Visakha Samacharam
MINI FUNCTION HALL
100 Seating
Call : 93939 49345



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం



RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 196 విశాఖపట్నం, 17 మే 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జూన్ 4వ తేదీన జరగబోయే కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయా నియోజకవర్గాల ఆర్వోలకు, ఇతర అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున సూచించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో గురువారం ఉదయం నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలపై ఆయన చర్చించారు. పోలింగ్ అనంతరం ఆయా స్ట్రాంగ్ రూమ్లకు ఈవీఎంల తరలింపు, ఇతర సాంకేతిక ప్రక్రియల పూర్తి, ఇతర అంశాల గురించి ఆయా ఆర్వోలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో చేపట్టిన చర్యలు సంతృప్తి కరంగా సాగాయని, అందరూ సమష్టి కృషితో సేవలందించారని పేర్కొన్నారు. ఇదే ఒరవడిని కౌంటింగ్ ప్రక్రియలో కూడా కొనసాగించాలని సూచించారు. ఈవీఎంల భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ల వద్ద భద్రతాపరమైన ఏర్పాట్లపై రోజువారీ సమీక్షించుకోవాలని ఆయా ఆర్వోలకు చెప్పారు. ప్రతి రోజూ స్ట్రాంగ్ రూమ్లను చూసిరావాలన్నారు. పోటీ చేసిన అభ్యర్థులతో రోజూ సంప్రదిం చాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోస్టల్ బ్యాలెట్లను కూడా నిర్ణీత సమయంలో స్ట్రాంగ్ రూమ్లకు చేరవేయాలని, భద్రతాపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇతర జిల్లాలకు చెందిన పోస్టల్ బ్యాలెట్లను వేరు చేసి తదుపరి చర్యలు

(మిగతా 2లో)

## 'దేశం మొత్తం ఏపీ ఫలితాలు చూసి షాక్ అవుతుంది'.. సీఎం



ఏపీలో మరోసారి అధికారంలోకి వస్తున్నామని.. గతంలో కంటే కూడా ఎక్కువ సీట్లు వస్తాయని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు సీఎం జగన్. మే 16న గురువారం ఐ ప్యాక్ ప్రతినిధులతో సీఎం జగన్ భేటీ అయ్యారు. విజయవాడలోని బెంజ్ సర్కిల్?లో ఉన్న ఐ ప్యాక్ ఆఫీస్ కు చేరుకుని ఆ టీంను కలిసి కృతజతలు చెప్పారు. సీఎం జగన్ రాక నేపథ్యంలో ఐ ప్యాక్ టీం సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో తన పార్టీ కోసం పనిచేసినందుకు ఐ ప్యాక్ టీం ప్రతినిధులను అభినందించారు సీఎం జగన్. ఈ నేపథ్యంలో బెంజ్ సర్కిల్ చుట్టుపక్కల ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు పోలీసులు. మే 17న విదేశీ పర్యటనలో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి సీఎం జగన్ లండన్ వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో జరిగిన పోలింగ్ శాతం, విజయావకాశాలపై ఐ ప్యాక్ ప్రతినిధులతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో తమ పార్టీకి విజయావకాశాలు ఏ మేర ఉన్నాయి అనే దానిపై సమాచారం అడిగి తెలుసుకునేందుకు అక్కడకు చేరకున్నారన్న అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. సీఎం జగన్ తో పాటు మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ ఉన్నారు.

అయితే ఐ ప్యాక్ టీంతో మాట్లాడిన తరువాత సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరోసారి ఏపీలో అధికారంలోకి వస్తున్నామని చెప్పారు. గతంలో కంటే కూడా ఎక్కువ సీట్లు వస్తాయని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత ఏడాదిన్నర కాలంగా ఐప్యాక్ టీం

(మిగతా 2లో)

## ఏపీలో ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు



**దిల్లీ:** ఏపీలో ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు విడుదల చేసింది. ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో పోలీసు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. టోల్‌ఫ్రీ నంబర్, ఈమెయిల్ ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం కల్పించాలని సూచించింది. కేంద్ర పర్యావరణశాఖ తరచూ తనిఖీలు చేపట్టాలని ఆ సమాచారాన్ని రాష్ట్ర అధికారులకు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు చెప్పాక కూడా యంత్రాలు వాడారని కేంద్ర పర్యావరణశాఖ తరఫు న్యాయవాది తెలపగా కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలకు వెనుకాడవద్దని ఆదేశించింది.

"ఎన్జీటీ తీర్పులోని ప్రతి అంశాన్ని తప్పక పాటించాలి. కేంద్ర అధికారులు గుర్తించిన మైనింగ్ ప్రదేశాల వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి. ఆయా ప్రదేశాలను జిల్లా కలెక్టర్లు తనిఖీ చేయాలి. ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి క్రిమినల్ చర్యలు చేపట్టాలి. జూన్ 9లోపు ఆదేశాల అమలుపై

(మిగతా 2లో)

## 72 గంటలు తనిఖీలు: రూ.170 కోట్లు సీజ్





**నాందేడ్:** మహారాష్ట్రలోని నాందేడ్‌లో బండారీ ఫైనాన్స్, అదీనాథ్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్‌పై ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.170 కోట్ల విలువైన సంపదను స్వాధీనం చేసుకుని.. సీజ్ చేశారు. అందులో రూ. 14 కోట్లతోపాటు 8 కేజీల బంగారు కూడా ఉంది. ఈ మేరకు ఆదాయపు పన్ను శాఖ అధికారులు గురువారం వెల్లడించారు.

నాందేడ్‌లో బండారీ ఫైనాన్స్, అదీనాథ్ అర్బన్ మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్.. భారీగా పన్ను ఎగవేతకు పాల్పడినట్లు గుర్తించామని వివరించారు. ఆ క్రమంలో స్థానిక ఆలీబాయ్ టవర్స్‌లోని బండారీ ఫైనాన్స్ కార్యాలయం, అదీనాథ్ అర్బన్ మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్, కోకాటే కాంప్లెక్స్‌లోని మూడు కార్యాలయాలు, కోఠారీ కాంప్లెక్స్‌లోని కార్యాలయంలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఆదాయపు పన్ను శాఖ అధికారులు చెప్పారు.

అయితే నాందేడ్‌లో ఇంత మొత్తంలో నగదు సీజ్ చేయడం ఇదే తొలిసారని వారు తెలిపారు. అలాగే పన్ను ఎగవేత కేసులో అందుకు సంబంధించిన వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. మే 10 తేదీ నుంచి మే 12వ తేదీ వరకు నిర్వహించిన ఈ తనిఖీలు మొత్తం 25 మంది ఉన్నతాధికారులు పాల్గొన్నరన్నారు.

(మిగతా 2లో)

## మళ్లీ వైసీపీదే అధికారం: అమర్నాథ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదే మళ్లీ అధికారమని గత ఎన్నికల్లో కన్నా ఒక్క సీటయినా తమకు అధికంగా వస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ ధీమా వ్యక్తం చేశారు. విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష విజయాన్ని సాధిస్తుందని తెలియజేశారు. విశాఖ వేదికగా జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని అమర్నాథ్ చెప్పారు. ఈ ఎన్నికల్లో భారీగా ఓట్లు పోల్ అయిన అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు అమర్నాథ్ సమాధానం చెబుతూ, గడచిన ఐదు సంవత్సరాలలో, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో 85% కుటుంబాలకు మేలు చేసిందని, వారంతా ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేశారని నమ్ముతున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 80 నుంచి 85% ఓట్లు పోలయ్యాయని, దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలవడం, మధ్యతరగతి ప్రజలకు, మహిళలకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల అభ్యున్నతికి కృషి చేయడంతో వారంతా ఈ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటు వేశారని అమర్నాథ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరింత మెరుగైన పాలన జగన్మోహన్ రెడ్డి అందిస్తారన్న నమ్మకంతో ప్రజలు వైసిపికి అధిక సంఖ్యలో ఓట్లు వేశారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలకు అనుగుణంగా మెరుగైన ఫలితాలు సాధిస్తామని అమర్నాథ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజా హితం కోరి ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలను

(మిగతా 2లో)

## విశాఖలో చెవిరెడ్డి స్కామ్ వెయ్యి కోట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నిత్యం దైవ నామస్మరంలో ఉన్నట్లు కనిపించే వైసీపీ శాసనసభ్యుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోటరీలో ముఖ్యుడు అయిన చంద్రగిరి ఎం ఎల్ ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనకు ఏమాత్రం సంబంధం లేని విశాఖకు వేయి కోట్ల రూపాయలకు పైగా పంగనామాలు పెట్టారు. క్రైస్తవుడైన ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను హిందువులు వ్యతిరేకించకుండా ఆయన ఇంట్లో గోశాల ఏర్పాటు చేసి పదేపదే ఆలయ సెట్లు నిర్మించి ఆ పలుకుబడితో విశాఖలో భారీ స్కాములు చేసేశారు.

**ఋషికొండ విధ్వంసకారుడు,వ్యాపారి ఆయనే**

బినామీలతో ఋషికొండను విధ్వంసం చేయించిన చెవిరెడ్డి భాస్కర రెడ్డి వేల లారీల గ్రావెల్ తో వందల కోట్లు సంపాదించారు. ఋషికొండను తవ్వగా వచ్చిన గ్రావెల్ రాళ్లను నిబంధనలకు విరుద్ధంగా సముద్రం ఒడ్డున సి ఆర్ జెడ్ ప్రాంతంలో డంపు చేయించిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్కడి ఎర్ర మట్టిని మాత్రం విశాఖ పోర్టుకు తరలించి భారీగా లబ్ధి పొందారు. గంగవరం పోర్టు అధినేత ముఖ్యమంత్రి జగన్ కి సన్నిహితులు కావడం, స్వయంగా కారు చౌకుగా పోర్ట్ లోని విక్రయించడానికి చెవిరెడ్డి సొమ్ము చేసుకొని మట్టి కాంట్రాక్ట్ తెచ్చుకున్నారు. ఆ కారణంగానే ఋషికొండపై అవసరం లేని చోట, నిర్మాణాలు లేని చోట కూడా లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వి అమ్ముకున్నారు. విశాఖ పోర్ట్ ట్రస్ట్ లో అదాని నిర్మిస్తున్న బెర్త్ లు అవసరాల కోసం వందల కోట్ల విలువైన ఈ మట్టిని తరలించి అమ్ముకొని సొమ్ముచేసుకున్నారు.

**పెందుర్తి గుర్రంపాలెంలో భారీ స్కాం**

తనకు ఏమాత్రం సంబంధం లేని పెందుర్తి నియోజకవర్గం గుర్రం పాలెంలో 200 ఎకరాల్లో క్వారియింగ్ చేసి వందల కోట్లు సంపాదించారు. ప్రభుత్వం పరిశ్రమలుకని కేటాయించిన ఈ భూమిలో చాలా తెలివిగా మైనింగ్ చేశారు. ఈ ప్రాంతం లో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం కాదని ప్రభుత్వ అధికారులతోనే సర్టిపై చేయించి తన మైనింగ్ అవసరాలకు వాడుకున్నారు. కేవలం మైనింగ్ చేసేందుకే ఈ

(మిగతా 2లో)


మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 26-05-2024, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 3.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
500 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
జనహిత మ్యాట్రిమోనీ
9393949345, 8074541283
Compli

## (మొదటి పేజీ తరువాయిలు)

### కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

చేపట్టాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ నాటికి ఎలాంటి సాంకేతిక అంశాలు పెండింగ్లో లేకుండా చూసుకోవాలని, అన్ని రకాలు సంసిద్ధంగా ఉండాలని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు గాను ఆయా అధికారులకు, సిబ్బందికి శిక్షణా శిబిరాలను నిర్వహించాలని, అన్ని అంశాలపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. అందరూ సమన్వయం వహించి ఫలితాల వెల్లడిలో ఎలాంటి గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సరిపడా సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. సమావేశంలో ఎంసీసీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

### 'దేశం మొత్తం ఏపీ ఫలితాలు చూసి షాక్ అవుతుంది'.. సీఎం

అందించిన సేవలు వెలకట్టలేనివని సంస్థ చేసిన కృషిని కొనియాడారు. ఎంపీ సీట్లు కూడా గతంలో కంటే ఎక్కువ వస్తాయని చెప్పారు. ఈ సారి ఏపీలో వచ్చే ఫలితాలను చూసి దేశం షాక్ అవుతుందని చెప్పారు. ఈ ఐదేళ్లకు మించిన గొప్ప పాలనను అందించబోతున్నామని తెలిపారు. 2019లో వైఎస్ఆర్సీపీకి 151 స్థానాలు వస్తాయని ఎవ్వరూ నమ్మలేదని గతాన్ని గుర్తు చేశారు. ప్రజలు సుపరిపాలనను చూసి మద్దతు ఇచ్చారన్నారు.

గతం 2019 ఎన్నికల్లో కూడా సీఎం జగన్ విజయానికి ఈ ఐ ప్యాక్ టీం ఎంతగానో దోహద పడింది. ఈ సారి సీఎం జగన్ చేపట్టిన యాత్రలు, ప్రచార వేదికలు, నియోజకవర్గాల్లో మీటింగ్ లను ఈ సంస్థ నిర్ణయించింది. ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించి గ్రౌండ్ లెవలె రియాలిటీని పరిశీలించి ఇలా ప్రత్యేకంగా సభలు, సమావేశాలు రూపొందించింది. ఐ ప్యాక్ టీం అందించిన ప్రణాళిక అధారంగానే సీఎం జగన్ తన ఎన్నికల ప్రచారాన్ని విజయవంతంగా ముగించారు. దీని ప్రభావం ఏపీలో పోలింగ్ శాతం భారీ స్థాయిలో పెరిగింది. అయితే పోలింగ్ జరిగిన శైలిపై ప్రతి ఒక్కరిలో తీవ్రమైన ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో వైసీపీ నాయకులు తమకు విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయంటూ చెప్పుకుంటున్నారు. ఇలాంటి తరుణంలో సీఎం జగన్ ప్రముఖ రాజకీయ పరిస్థితులను అవగాహన వేసే ఐ ప్యాక్ టీం ప్రతినిధులను కలవడం ప్రత్యేకత సంతరించుకుంది.

### ఏపీలో ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అఫిడవిట్ సమర్పించాలి" అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణ జులై 15కి వాయిదా వేసింది.

### 72 గంటలు తనిఖీలు: రూ.170 కోట్లు సీజ్

నాందేడ్లో వ్యక్తిగత రుణాలు ఇచ్చే వ్యాపారాన్ని బండారీ సోదరులు గతంలో ప్రారంభించారని... ఆ క్రమంలో ఈ రుణాలు భారీగా మంజూరు చేసినట్లు తమకు సమాచారం అందిందని.. దీంతో ఈ దాడులు నిర్వహించినట్లు వివరించారు.

### మళ్లీ వైసీపీదే అధికారం: అమర్నాథ్

ప్రజల ఆహ్వానించారని, అందుకే ఇంత పెద్ద ఎత్తున జనం వచ్చి వైసిపికి ఓటు వేశారని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో ఓటర్లు అధిక సంఖ్యలో వచ్చి ఓట్లు వేశారని, వారికి అందిన సంక్షేమ ఫలాలను దృష్టిలో పెట్టుకుని మళ్లీ జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో జనం ఓటు వేయడానికి బారులు తీరానని ఆయన చెప్పారు.

ఇది ఇలా ఉండగా కేంద్రంలో విజయానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ ఏ పార్టీకి రాదని, అందువలన అత్యధికంగా ఎంపీలను గెలుచుకుంటున్న వైసీపీ ఎంపీల మద్దతు అవసరం ఆయా పార్టీలకు ఉంటుందని అమర్నాథ్ తెలియజేశారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు, రాష్ట్ర ప్రయోజనాలను ముడిపెట్టి, ఆయా పార్టీలకు మద్దతు ఇస్తామని అమర్నాథ్ తెలియజేశారు. కేంద్రంలో ఏ పార్టీకైనా వైసిపి ఎంపీల అవసరం కచ్చితంగా ఉంటుందని అమర్నాథ్ స్పష్టం చేశారు.

### విశాఖలో చెవిరెడ్డి స్కామ్ వెయ్యి కోట్లు

భూమిని పరిశ్రమలకు పనికి రాదని పలుకుబడితో సర్టిఫై చేయించారు. ప్రస్తుత పర్యాటక శాఖ మంత్రి రోజా ఏపీఐఐసీ చైర్మన్గా ఉండగా ఈ భూములకు లినాట్ ఫిట్ ఫర్ ఇండస్ట్రీస్ అనే సర్టిఫికెట్ మంజూరు చేయించి దాని ఆధారంగా ఆ భూముల్లో మైనింగ్ చేసి సొమ్ము చేసుకున్నారు.

బక్కన్నపాలెం లో రెండు వందల కోట్ల టిడిఆర్ ఆంధ్ర ,తెలంగాణల్లో తాను చేస్తున్న సర్వేలకు డబ్బు కావాలంటూ మధురవాడ సమీపంలోని బక్కన్నపాలెం సర్వే నెంబర్ 2 లొ 208 కోట్ల టిడిఆర్ బాండ్లను తాడేపల్లి ప్యాలెస్ ఒత్తిడితో దక్కించుకున్నారు.నిబంధనలకు విరుద్ధంగా మహావిశాఖ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం చెవిరెడ్డికి లబ్ధి చేకూర్చేందుకు టి.డి.ఆర్ బాండ్లు మంజూరు చేశారు. ఇది అక్రమమంటూ ఫిర్యాదుల వెళ్లినా, తమకూ తెలిసినా తాడేపల్లి ప్యాలెస్ వత్తిడికి తలొగ్గారు.

ఫార్మసిటీలో డంపులుపరవాడలోని ఫార్మాసిటీలో పలువురు పారిశ్రామికవేత్తలను బెదిరించి,భయపెట్టి రసాయన వ్యర్థాల డంపులను చెవిరెడ్డి స్వాధీనం చేసుకున్నారు. అప్పట్లో ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్చార్జిగా పనిచేసిన రాజ్యసభ సభ్యుడు పి. విజయ్ సాయి రెడ్డి ద్వారా ఈ డంపులతో వ్యాపారం చేసుకొంటున్నారు. ఈ కారణంగానే ఫార్మా సిటీలో తరచూ ప్రమాదాలు జరిగినా అధికారులు ధైర్యంగా ఎవరిపైనా చర్యలు తీసుకోలేక పోతున్నారు.

**చెవిరెడ్డి బాటలో ఇంకెందరో..?**

తిరుపతి జిల్లా చంద్రగిరి శాసనసభ్యుడిగా ఉన్న చెవిరెడ్డి విశాఖకు వచ్చి ఐదేళ్లలో 1000 కోట్లకు పైగా వ్యాపారం చేశారంటే ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలో దోపిడీ ఎంతగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. వైయస్ జగన్ దోపిడి బృందం ఆస్తులను దోచుకుని ప్రకృతి వనరులను ధ్వంసం చేసింది. వీటన్నిటి పైన ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నాం.రానున్న కూటమి ప్రభుత్వంలో వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా కూటమి అధినేతలకు విజ్ఞప్తి చేస్తాం.ఈ సమావేశంలో జనసేన చోడవరం నియోజకవర్గ ఇంచార్జి పి వి స్ న్ రాజు,ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త నాగలక్ష్మి చౌదరి,టీడీపీ జోన్ కోఆర్డినేటర్ పోతన్నరెడ్డి,వార్డు అధ్యక్షుడు పోతు వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

### కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలి : సిఐటియూ



**అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్):** అచ్చుతాపురం ఎస్ ఈ జెడ్ పరిధిలో సింబయో జనరిక్స్ ఫార్మా కంపెనీలో బుధవారం నైట్ షిఫ్ట్ లో విధులు నిర్వహిస్తున్న కజల్ బౌరీ పశ్చిమ బెంగాల్ చెందిన కార్మికుడు ముఖంపై రసాయనాలు పడి తీవ్ర గాయాలు పాలవ్వడంతో అతనిని ఆసుపత్రిలో చేర్చారు. గురువారం నాడు ఆసుపత్రిలో ఉన్న కార్మికుడుని పరామర్శించిన అనంతరం సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము మాట్లాడుతూ నిత్యం పరిశ్రమల్లో ఏదో ఒక ప్రమాదం జరుగుతున్నా పరిశ్రమ యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని పరిశ్రమలు పర్యవేక్షించాల్సిన ఫ్యాక్టరి ఆఫ్ ఇన్స్పెక్టర్, లేబర్ అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రమాదాలు జరిగే ప్రాంతంలో పనిచేసే కార్మికులకు మెరుగైన సేఫ్టీ పరికరాలు అందిస్తే ఇటువంటి ప్రమాదాలు జరగవన్నారు. యాజమాన్యాలు లాభాలే పరమావధిగా కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టి కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయన్నారు . ఇటువంటి ఘటనలు పునారావృతం కాకుండా పరిశ్రమలలో సేఫ్టీ ఆడిట్ నిర్వహించి,వాటిలో ఉన్న లోపాలపై అధికారులు పర్యవేక్షణ చేసి కార్మికులకు తగు రక్షణ కల్పించాలని గాయపడిన కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించి వలన కార్మిక కుటుంబాన్ని ఆదుకోవాలని,భద్రతా ప్రమాణాలు పాటించని ఫార్మ కంపెనీలపై ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు చేపట్టాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నామన్నారు.

### పంచాంగం

| | |
|---|---|
| శుక్రవారం 17-05-2024 | |
| క్రోధి నామ సంవత్సరము | |
| ఉత్తరాయణం, వసంతరుతువు | |
| వైశాఖమాసం | |
| తిథి | : బ. నవమి ఉ. 09.07 |
| నక్షత్రం | : పుబ్బ రా. 09.35 |
| వర్జ్యం | : ఉ. 05.35 ల 07.15 |

### రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు లేఖ

ఈ-ఆఫీస్ వెర్షన్ ను అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ప్రభుత్వం షెడ్యూల్ చేసిన ఈ-ఆఫీస్ వెర్షన్ అప్ గ్రేడ్ వల్ల సీఎంవో, చీఫ్ సెక్రటరీ, ప్రభుత్వ విభాగాల సేవలకు సంబంధించి ఈ ఆఫీస్ ఈ నెల 17 నుండి 25 వరకు అందుబాటులో ఉండదు.

అత్యవసరంగా ఇప్పుడు చేపట్టిన ఈ విధానంపై అధికారులు, రాజకీయ పార్టీలో అనుమానాలు ఉన్నాయి

గత 5 ఏళ్లలో ప్రభుత్వం తీసుకునే ముఖ్యమైన నిర్ణయాలకు సంబంధించిన జీవోలను కూడా ప్రభుత్వం వెబ్ సైట్ లో పెట్టడకుండా రహస్యంగా ఉంచుతోంది.

అడ్డగోలుగా విడుదల చేసిన జీవోలను, ప్రభుత్వ పారదర్శకతను ప్రశ్నించిన వారిపై ప్రభుత్వం దాడి చేసింది.

ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న ఈ సమయంలో ఈ-ఆఫీస్ వెర్షన్ మార్పు కోసం నిర్ణయం తీసుకోవడం సరికాదు.

17వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఈ ఆఫీస్ మూసివేత, అప్ గ్రేడ్ ప్రక్రియను కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టేదాకా నిలిపివేయాలని సీఎస్ ను ఆదేశించాలి

ఇప్పటికే పలు కీలకమైన రికార్డులు మాయమైనట్లు తెలిసింది.

కొద్దిరోజుల క్రితం నిబంధనలకు విరుద్ధంగా పలు రికార్డులను సీఐడీ కూడా అనుమతి లేకుండా కాల్చేసింది.

ప్రభుత్వ రికార్డుల మాయం, కాల్చివేతపై సీఈఓకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఈ నేపథ్యంలో అన్ని ఫైల్‌లు, నోట్ ఫైల్‌లు, రికార్డ్‌లు మాయంకాకుండా భద్రపరచాలి. అన్ని హెచ్ఓడీలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి.

ఇప్పటికే సిసి కెమెరాలు ఉన్న చోట పరిశీలన జరపాలి.

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉన్న ఫిజికల్ డాక్యుమెంట్లు, డిజిటల్ డాక్యుమెంట్లు భద్రపరిచేలా చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు ఇవ్వాలని కోరిన చంద్రబాబు నాయుడు.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.




కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 17-05-2024


## జన్మతిథులు - ఫలితాలు

మనం నిత్యవ్యవాహారంలో శుభాశుభ కర్మలన్నిటికి విశేషాలను గమనించడానికి ఉపయోగపడే గ్రంధానికి పంచాగం అని పేరు.తిధి,వార,నక్షత్ర,యోగ,కరణాలకు పంచాంగం అని పేరు. ఈ ఐదు అంగాలే కాక లగ్న,ముహూర్త,ప్రయాణ సంబంధమైన ఎన్నో విశేషాలను వివరించడానికి ఈ కరదీపికను ఉపయోగిస్తారు. భారతీయుల నిత్యజీవన వ్యవహారంలో పంచాంగం లేకుండా పని జరగదు.అన్ని విశేషాలకు,పర్వాలకు,శుభాశుభ వ్యవహారాలకు పంచాంగం అవసరం అవుతుంది. అయిదు అంగాలు కలది పంచాంగం.దీనికి తిధి పతి అని పేరు కూడా కలదు.దీనిలో తిథి,వార,నక్షత్రం,యోగం,కరణం అనే అయిదు అంగాలు ఉంటాయి.

వైదిక కర్మలు చేయవలిసిన కాలాన్ని తెలపడం,ఆకాశంలో ఉన్నమొదలు అయిన వాటి సరి అయిన స్థితిని తెలపడం,దాని వలన మానవులకు,దేశానికి కలిగే మంచి చెడులను తెలపడం ప్రయోజనాలు.ఉత్తమ తిధివార నక్షత్ర యోగ కరణాలు గ్రహించి సుమూహూర్తాలు పెట్టుకోవడానికి, చెడ్డ తిధి,వారదులను సుమూహూర్తాలలో వదిలివేయటానికి పంచాంగం ఉపయోగపడుతుంది. కొన్ని తిధి వార నక్షత్రాదులు కొన్ని పనులకు విధించబడ్డాయి.

స్నానం, పూజ, జపం,హెూమం మొదలగునవి ధార్మిక కార్యాలను చేసేందుకు కాలసంకీర్తనం చేయాలి. దానిలో సంవత్సరం, ఆయనం, ఋతువు, మాసం, పక్షం, తిధి,వారం చెప్పాలి.వీటిని పంచాంగం ద్వార గ్రహించాలి. ఇవి ఐదు సూర్య,చంద్ర గమనాలపై ఆధారపడి ఉంటాయి.

మొదటిది తిథి . తిధి: చంద్రుడు సన్నని రేఖలా కనిపించి క్రమంగా వృద్ధి చెందుతూ 15 వ రోజుకి పూర్తిగా పూర్ణ చంద్రుడుగా కనిపిస్తాడు,మరల క్రమంగా క్షీణిస్తూ 15 వ రోజుకి అసలు కనిపించకపోవటం మనం గమనిస్తూ ఉంటాము .చంద్రుడు పూర్తిగా కనిపించిన రోజును పూర్ణిమ అని అస్సలు కనిపించని రోజుని అమావాస్య అని అంటాము.ఈ ప్రక్రియ మొత్తం 29 రోజులలో జరుగుతుంది.సూర్యుడు నుండి 12 డిగ్రీల దూరానికి ఒక తిథి ఏర్పడుతుంది.ఎలా 180 డిగ్రీల దూరం ఇద్దరి మధ్య ఏర్పడే సమయానికి పౌర్ణిమ ఒకే డిగ్రీలో కలిసినప్పుడు అమావాస్య ఏర్పడుతుంది.

మనం పుట్టిన తిధి ప్రకారం వాటి ఫలితాలు ఏలా ఉంటాయో తెలుసుకొందాం .

1808వ సంవత్సరంలోనే ఇది ప్రారంభమైందని చెబుతారు. జర్మనీలో అప్పట్లో కిండర్‌ఫెస్ట్ పేరిట కేవలం పిల్లలకు మాత్రమే బర్త్ డే వేడుకలను నిర్వహించేవారట. మనం కట్ చేసే సుతిమెత్తని మృదువైన కేకులా మన జీవితం కూడా సాఫీగా సాగాలని నమ్ముతారు. అందుకే స్పెషల్ వేడుకల్లో కేక్‌ను కట్ చేస్తారు. చరిత్రకారుల ప్రకారం, పుట్టినరోజు జరుపుకునే సంప్రదాయం ఈజిప్ట నాగరికతతో ప్రారంభమైంది మరియు ఇది పురాతన రోమ్‌లో ప్రజాదరణ పొందింది. మొదట్లో యాభై ఏళ్లు పైబడిన వారి జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకునేవారు, మగవారి జన్మదినానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. పుట్టినరోజు కేక్ చాలా ముఖ్యం. ప్రతి ఒక్కరికి పిల్లల పుట్టినరోజు కేక్ లేదా పెద్దలకు భావోద్వేగ అనుబంధం ఉంటుంది. ఏ పుట్టినరోజు వేడుక అయినా కేక్ సువాసన లేకుండా అసంపూర్ణంగా కనిపిస్తుంది. కేక్ యొక్క మృదువైన స్పర్శ హృదయాన్ని పిండి చేస్తుంది.

పాడ్యమి:- ఈ తిథి యందు జన్మించిన దేవపూజ తత్పరుడు, ...నం కలిగినవాడు,శిల్ప విద్య విశారదుడు,మంత్రమందు అభిచార (చేతబడి) కర్మయందు సమర్ధుడు .

విదియ:- ఈ తిధి యందు జన్మించిన, శత్రువులను హతమార్చువారు,పశువులు యందు దయ కలవాడు,పరాక్రమము కలిగిన వాడు, అభిమానము ,సంపద గలిగినవాడు అయి ఉండును.

తదియ:- ఈ తిథి యందు జన్మించిన అమితమైన సౌందర్యం, అభిమానం ధనం కలవాడు, విద్యగలవాడు, మనస్సున అహంకారి,బంధువుల కార్యమందు ఇష్టము కలవాడు.

చవితి:-ఈ తిధి యందు జన్మించిన సర్వకార్య విఘ్నము చేయువాడు,క్రూరుడు,ప్రపీడనానికి ఉన్న మార్గాన్ని అన్వేషించు వాడు,అత్యాశ కలవాడు, లావాటి శరీరం కలవాడు వ్యసనములు కలవాడు అయి ఉండును.

పంచమి:- ఈ తిథి యందు జన్మించిన సౌభాగ్యము, పాండిత్యము, సంపద కలవాడు, మాలావస్త్రము మొదలగు అలంకార వస్తువులందు ఇష్టము కలవారు ఇతరులకు ఉపకారం చేయువాడు.

షష్టి:- ఈ తిధి యందు జన్మించిన బలము,చాల సేవకాజనులు కలవాడు,ముక్కోపి, ...నం కలవాడు,దైవపూజయందు ఇష్టము కలవాడు, క్షేమము గలవాడు,ఇతరములు యొక్క మంచిని గుణములను స్వీకరించు వాడు.

సప్తమి:- ఈ తిధి యందు జన్మించిన క్రూరముగా పలుకువాడు,చెడ్డ మనస్సు గల సేవకాజనులు కలవాడు,శుభకర్మ యందు ఇష్టము కలవాడు,ఇంద్రియ నిగ్రహం కలవాడు,బలవంతుడు,రోగపీడితుడై ఉండును.

అష్టమి:-ఈ తిధి యందు జన్మించిన పరాక్రమము,స్వాతంత్రము కలవాడు,పీడించువాడు,వెంటనే కోపించే వాడు, మంచి శరీరం,కామశీలం కలవాడై ఉండును.

నవమి:- ఈ తిధి యందు జన్మించిన కోపము,స్వకార్య ఇష్టతయు,ఇతరులను ద్వేషించుట,చెడ్డ భార్యా పుత్రులు కలవాడు,దొంగలకు నాయకుడై ఉండెను.

దశమి:- ఈ తిథి యందు జన్మించిన ధర్మశీలము,సుఖము,సత్ స్వభావము,సంపదయు,వాక్ సామర్థ్యము కలవాడు,కాముకుడు,బంధు స్నేహం కలవాడు, పరస్త్రీలందు ఆసక్తి గలవాడు అయి ఉండును.

ఏకాదశి:- ఈ తిథి యందు జన్మించిన పూజ్యుడు,సదాచారం కలవాడు,మంచి సేవకులు కలవాడు,సౌభాగ్యము,సంపద,మంచి స్వభావము కలవాడు అయి ఉండును.

ద్వాదశి:- ఈ తిథి యందు జన్మించిన విష్ణు భక్తుడు ,త్యాగి, ధనవంతుడు, ప్రభువు, సర్వజనప్రియుడు, నిర్మల మనస్సు కలవాడు,విద్యావంతుడు,పుణ్యవంతుడు అయి ఉండును.

త్రయోదశి:- ఈ తిథి యందు జన్మించిన కామియు,దర్పల శరీరుడు,సత్యం పలుకువాడు, మనోహరుడు, లుబ్ధుడు, ధనహీనుడు అయి ఉండును.

చతుర్దశి:- ఈ తిథి యందు జన్మించిన పరస్త్రీలను, ఇతరులను ద్రవ్యం అడుగువాడు, తెలివి తక్కువ వాడు,అందరికి శత్రువై ఉండును. కోపము, దుస్వభావము.భయంకరుడు అయి ఉండును.

పౌర్ణమి:- ఈ తిధి యందు జన్మించిన పరిపూర్ణమయిన అంగములు కలవాడు,విద్య ,వినయము ,యశస్సు కలవాడు, శాస్త్ర అర్ధములు తెలిసినవాడు ప్రధాని అయి ఉండును.

అమావాస్య:- ఈ తిధి యందు జన్మించిన దేవతలను, తల్లితండ్రులను పూజించు వాడు,కామి,పశుసంపదను నాశనం చేయువాడు,రోగి,బలం లేని శరీరం కలవాడు,దరిద్రుడు అయి ఉండును.

శుక్ల పక్షం యందు తిథులకు చెప్పిన శుభఫలములలో వృద్ధి, అశుభ ఫలములకు హానియు ,బహుళ పక్షము నందు తిథులలో శుభఫలములు తగ్గుత,అశుభ ఫలములు పుష్టియు అగును.

## యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు డాబర్ గ్లూకోజ్ 'ఇన్‌స్టంట్ ఎనర్జీ ఇండియా' ప్రచారాన్ని ప్రారంభించింది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హౌస్ ఆఫ్ డాబర్ నుండి ప్రముఖ ఇన్‌స్టంట్ ఎనర్జీ డ్రింక్ అయిన డాబర్ గ్లూకోజ్ యువ క్రీడా ప్రతిభను ప్రోత్సహించడానికి మరియు యువ క్రీడాకారులలో శక్తి మరియు సత్తువ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి 'ఎనర్జైజ్ ఇండియా' అనే మెగా క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశం అంతటా ప్రధాన క్రీడా అకాడమీలు.

ప్రచారంలో భాగంగా, డాబర్ గ్లూకోస్ ప్రముఖ వైద్యుడు మరియు నిపుణులతో కూడిన STC SAI బాక్సింగ్ అకాడమీ విశాఖపట్నంలో ఎనర్జీ మరియు స్టామినా మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక అవగాహన సెషన్‌ను నిర్వహించింది. ఈ సెషన్ అథ్లెట్లు వారి పనితీరును ఆప్టిమైజ్ చేయడానికి మరియు వారి పూర్తి సామర్థ్యాన్ని సాధించడంలో సహాయపడటానికి విలువైన అంతర్దృష్టులు మరియు వ్యూహాలను అందించింది. డాబర్ ఈ అకాడమీలోని అగ్రశ్రేణి క్రీడాకారులను కూడా సత్కరించింది. %హా+జీూ%. మల్లికా %వీణ%. మెహెరున్నీసా బేగం & జె భానుప్రకాష్. ఈ కార్యక్రమంలో డాబర్ ఇండియాకు చెందిన దినేష్ కుమార్, బాక్సింగ్‌లో ద్రోణాచారి అవార్డు గ్రహీత, ఐ వెంకటేశ్వరరావు,



ఉషా నాగిశెట్టి ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీత (ఇండియన్ రైల్వే), ఎం. దుర్గారావు కోచ్ బాక్సింగ్, దేశసేవా ఫౌండేషన్ కార్యదర్శి అమోల్ హండే, STC SAI బాక్సింగ్ అకాడమీ కోచ్‌లు మరియు ఇతర సహచరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. "యువ అథ్లెట్లలో శక్తి మరియు సత్తువ యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి మరియు వారి సంబంధిత క్రీడలలో రాణించడానికి అవసరమైన శక్తిని అందించడానికి మా 'ఎనర్జైజ్ ఇండియా' ప్రచారాన్ని ప్రారంభించడం మాకు ఆనందంగా ఉంది. బ్రాండ్‌గా, డాబర్ గ్లూకోజ్ అథ్లెట్లకు ఖచ్చితంగా సరిపోతుంది, స్పోర్ట్స్ ఔత్సాహికులు మరియు చురుకైన జీవనశైలిని నడిపించే వ్యక్తులు శారీరక శ్రమలో నిమగ్నమైన వ్యక్తులకు తక్షణ శక్తిని అందించేలా రూపొందించబడింది, "అని డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్-హెల్త్ సప్లిమెంట్స్ శ్రీ ప్రశాంత్ అగర్వాల్ చెప్పారు.

బాక్సింగ్‌లో స్పోర్ట్స్ ద్రోణాచారి అవార్డు గ్రహీత ఐ వెంకటేశ్వరరావు నిర్వహించిన ఎనర్జీ సెషన్‌లు సరైన పనితీరును నిర్ధారించడానికి సరైన పోషకా హారం మరియు హైడ్రేషన్ యొక్క ప్రాముఖ్యత గురించి యువ క్రీడాకారులకు అవగాహన కల్పించడంపై దృష్టి సారించాయి. సెషన్‌లో సత్తువ మరియు ఓర్పును మెరుగుపరచడానికి చిట్కాలు మరియు పద్ధతులు ఉన్నాయి, ఇవి ఏ అథ్లెట్‌కైనా కీలకమైనవి. "మా యువతలో ఆరోగ్యకరమైన మరియు చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడానికి డాబర్ గ్లూకోజ్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది. యువ క్రీడాకారులతో ఈ భాగస్వామ్యం ఈ లక్ష్యాన్ని సాధించే దిశగా మరో ముందడుగు. దాని రిఫ్రెష్ రుచి మరియు తక్షణ శక్తి బూస్ట్‌తో, డాబర్ గ్లూకోజ్ యువ క్రీడాకారులు శక్తివంతంగా ఉండటానికి మరియు వారి అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి సరైన ఎంపిక," శ్రీ అగర్వాల్ జోడించారు.

## జూన్ 4న ఎన్నికల ఫలితాలు చూసి జగన్ షాక్‌కు గురవుతారు : దేవినేని ఉమా



టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు అమరావతిలోని ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఇవాళ సీఎం జగన్ విజయవాడలో ఐప్యాక్ కార్యాలయానికి వచ్చి... 151కి పైగా అసెంబ్లీ స్థానాలు, 22కి పైగా ఎంపీ స్థానాలు గెలుస్తామని చెప్పడంపై ఉమా స్పందించారు.

మీడియా సమావేశంలో ఉమా మాట్లాడుతూ, జూన్ 4న వచ్చే ఎన్నికల ఫలితాలతో సీఎం జగన్ షాక్ కు గురవుతాడని అన్నారు. ఎన్నికల్లో జగన్ ఘోర పరాజయం చూసి దేశం ఆశ్చర్యపోతుందని, రాష్ట్ర ప్రజలు సంతోషపడతారని పేర్కొన్నారు.

"ఐదేళ్ల అరాచకాలు, మీ అవినీతి పరిపాలన, మీ లంచగొండి పరిపాలన, మీ దుర్మార్గ పరిపాలన చూసి... దేశవిదేశాల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది తరలి వచ్చి గ్రామాలకు గ్రామాలు మండుటెండలో మూడ్నాలుగు గంటలు నిలబడి ప్రజలు ఓటేశారు. అటు వెయ్యిమంది, ఇటు వెయ్యిమంది రాళ్లు విసురుకుంటున్నా... పల్నాడులో మహిళలు కాంపౌండ్ వాల్ దాటిపోకుండా నిలబడి ఓటేసి ఈ ప్రభుత్వానికి ఘోర పరాజయాన్ని చూపించబోతున్నారు. దేనికింత మిడిసిపాటు జగన్ రెడ్డీ?

ఈ ఐదేళ్లు ఏం ఉద్ధరించావని మళ్లీ అధికారంలోకి వస్తావని కలలు కంటున్నావు? నీ భ్రమలన్నీ కూడా జూన్ 4వ తేదీన తొలగిపోతున్నాయి. కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకునేందుకు ఎమ్మెల్యేలు, ఎంపీలతో మాట్లాడే ధైర్యం చేయలేకపోతున్న జగన్ రెడ్డి... ఐప్యాక్ టీమ్ సభ్యులతో మాట్లాడి జబ్బలు చరుచుకుంటున్నాడు, గప్పాలు కొడుతున్నాడు.

ఆ రోజు మిత్రపక్షాల సైన్యం బెర్లిన్ నగరంలో కదం తొక్కుతున్నప్పుడు కూడా మనమే గెలవబోతున్నాం అని నియంత హిట్లర్ తన సైన్యానికి చెప్పాడు. హిట్లర్ లేనప్పుడు కూడా... మనమే గెలవబోతున్నాం అంటూ గోబెల్స్ కూడా ఇలాగే ప్రచారం చేశాడు. రాష్ట్రంలో సజ్జల కూడా గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడు.

ఏం ఉద్ధరించావని నీకు ఎంపీ సీట్లు వస్తాయి జగన్? వై నాట్ పులివెందుల అని ఇవాళ కడప జిల్లాలోనే అంటున్నారు. కడప ఎంపీ సీటు కూడా మేమే గెలవబోతున్నాం అనే సమాచారాలు బయటికొస్తున్నాయి. ఓవైపు మీడియా, సోషల్ మీడియా, దేశమంతా ఘోషిస్తుంటే తట్టుకోలేక మూడ్రోజుల తర్వాత ఇవాళ బయటికొచ్చాడు.

నువ్వు పెంచి పోషించిన ఈ ఐప్యాక్ వాలంటీర్లను అడ్డంపెట్టుకుని ఎంతో కీలమైన డేటా చోరీ చేసింది. వాలంటీర్ల సాయంతో జగన్ ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని ఐప్యాక్ టీమ్ కు కట్టబెట్టాడు. చంద్రబాబు నాయకత్వంలో రాబోయే ఎన్డీయే ప్రభుత్వంలో ఈ అంశం పరిశీలనకు వస్తుంది.

బాబాయ్ ను చంపినందుకు నిన్ను గెలిపిస్తారా? ధరలు పెంచి, పన్నులు పెంచి రూ.8 లక్షల కోట్ల భారం వేసినందుకు, పేదల రక్తాన్ని పీల్చినందుకు నీకు ఓటేస్తారా? ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు, అన్ని నిధులు లక్షన్నర కోట్లు మళ్లించి, ఏం ఉద్ధరించావని పగటి కలలు కంటున్నావు జగన్ రెడ్డీ? అన్న క్యాంటీన్లలో పేదలకు అన్నం పెడితే ఓర్వలేకపోయావు, పెళ్లి కానుకలు ఇస్తే ఓర్వలేకపోయావు... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన 100కి పైగా పథకాలు రద్దు చేశావు... దేనికి కలలు కంటున్నావు?

మద్యపాన నిషేధం చేస్తేనే ఓట్లు అడుగుతానన్నావు... అవన్నీ మర్చిపోయావు. దేనికి నీ మిడిసిపాటు? నాసిరకం, విషపూరిత మద్యంతో 35 వేల కుటుంబాల్లో పుస్తెలు తెంచినందుకా? కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు, ఇసుక ధరలు పెంచినందుకా... మీరు గెలుస్తారని ఎగిరెగిరిపడుతున్నారు!

ఏపీలో 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని కేంద్రం పార్లమెంటులో చెబితే, సమాధానం చెప్పే ధైర్యం మీ ప్రభుత్వానికి లేదు. జాబ్ లెస్ క్యాలెండర్ ఇచ్చినందుకు ఎంతో కసిగా, యువత పోలింగ్ బూత్ ల వద్దకు ఓటేస్తే... తట్టుకోలేక 72 గంటల తర్వాత బయటికొచ్చి నేను 20 ఎంపీలు గెలుస్తా, 22 ఎంపీలు గెలుస్తా అని గప్పాలు కొట్టుకుంటున్నావా జగన్ రెడ్డీ?

రివర్స్ పీఆర్సీ ఇచ్చినందుకా నీకు ఓటేస్తారు? 4 లక్షల మందికి పైగా ఉద్యోగులు నాలుగు రోజుల పాటు మండుటెండల్లో నిలబడి ఓటేశారు. వాళ్ల కుటుంబ సభ్యులు బూత్ లకు వచ్చి కసిగా ఓటేశారు... వీళ్లు కనబడడంలేదా జగన్ రెడ్డీ? పోలవరాన్ని గోదావరిలో ముంచేశావు, నదుల అనుసంధానాన్ని ముంచేశావు, రాయలసీమ ప్రాజెక్టును గాలికి వదిలేశావు... రాయలసీమ ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతావు... ఇందుకా నీ మిడిసిపాటు... ఇందుకా నీకు ఓట్లేస్తారని కలలు కంటున్నావు?

ప్రజా రాజధాని అమరావతిని ధ్వంసం చేసి, మూడు లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తిని నిర్వీర్యం చేసి, వందలాది రోజుల పాటు ఉద్యమం చేసిన రైతులపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి వాళ్లను జైలు పాల్జేస్తే వాళ్ల ఉసురు ఈ వైసీపీ ప్రభుత్వానికి తగలదా? స్థానిక సంస్థలకు ఇచ్చిన 12 వేల కోట్ల రూపాయల నిధులను పక్కదారి పట్టించినందుకా నీకు ఓటేస్తారని మురిసిపోతున్నావు జగన్ రెడ్డీ?

అసత్య ప్రచారాలతో జగన్ రాష్ట్ర ప్రజలను ఇంకా నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. అందులో భాగంగానే ఇవాళ బయటికొచ్చాడు. ఇప్పుడు లండన్ ప్యాకప్ అవుతున్నాడు. జూన్ 1వ తేదీన మళ్లీ రెండు వారాల పొడిగింపు కోరుతూ సీబీఐ కోర్టును కోరతాడు.

వైసీపీ నేతలు, కార్యకర్తలకు ఒకటే చెబుతున్నా... మళ్లీ ఓట్ల లెక్కింపు రోజున మిమ్మల్ని కౌంటింగ్ ఏజెంట్లుగా నిలబెట్టడానికే ఈ అసత్య ప్రచారం చేస్తున్నాడు. జీతభత్యాలేవీ లేకుండా సజ్జల భార్గవ రెడ్డిని, ఇతరులందరీ వెళ్లగొట్టేశాడని సోషల్ మీడియాలో, మీడియాలో బయటికి వచ్చింది. అందుకే ఇవాళ జగన్ ఐప్యాక్ దొంగల ముఠా వద్దకు వచ్చి వాస్తవాలను కప్పిపుచ్చి, ప్రజలను, వైసీపీ శ్రేణులను నమ్మించాలనే ప్రయత్నాలు మొదలుపెట్టారు" అంటూ దేవినేని ఉమా స్పష్టం చేశారు.

## ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయన్న నిర్లక్ష్యం వద్దు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలు తరువాత జరిగిన సంఘటనలు, తీసుకోవాల్సిన భద్రత చర్యలపై విశాఖపట్నం రేంజ్ పరిధిలోని విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల ఎస్పీలు మరియు ఇతర పోలీసు అధికారులతో విశాఖ రేంజ్ డిఐజి విశాల్ గున్ని, విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో మే 16న సమీక్షా సమావేశం మరియు జూమ్ మీటింగు నిర్వహించారు.

ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి శ్రీ విశాల్ గున్ని, ఐపిఎస్ గారు మాట్లాడుతూ - గత రెండు మాసాలుగా రేంజ్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది చాలా కష్టపడి, ప్రణాళికాబద్ధంగా క్షేత్ర స్థాయిలో సమర్ధవంతంగా పని చేయడం వలన ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చిన్న చిన్న సంఘటనలు మినహా ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించుకోగలిగామని, అందుకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఎన్నికల తరువాత మన ప్రాంతం ప్రశాంతంగా ఉందన్న నిర్లక్ష్యం వద్దని, మరో 15రోజులు ప్రతీ ఒక్కరూ ఇదే స్ఫూర్తి, నిబద్ధతతో పని చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులు ఉన్నాయని, మన ప్రాంతంలో ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా క్షేత్ర స్థాయిలో మరింత సమర్ధవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పోలింగుకు కొద్ది రోజులు ముందు, పోలింగు రోజు, పోలింగు తరువాత గ్రామాల్లోచోటు చేసుకున్న చిన్న చిన్న సంఘటనల పట్ల నిర్లక్ష్యం వద్దని, ఆయా గ్రామాలను అధికారులు పలుమార్లు సందర్శించాలని, గ్రామ పెద్దలు, గ్రామస్థులతో మమేకమై, వారిని వివాదాలకు దూరంగా ఉండాలని, ఒకరితో ఒకరు శాంతియుతంగా మెలగాలని విజ్ఞప్తి చేయాలన్నారు. గ్రామాల్లో చురుకుగా ఉన్న వ్యక్తులను, రాజకీయంగా వివాదాలు సృష్టించే వ్యక్తులను గుర్తించి, వారిని పోలీసు స్టేషనుకు పిలిచి, కౌన్సిలింగు చేయాలని, క్షేత్ర స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను విశాఖపట్నం రేంజ్ డిఐజి ఆదేశించారు. ఓటు వేసేందుకు ఇతర ప్రాంతాల నుండి స్వగ్రామాలకు వచ్చిన వ్యక్తులు వలన ఏమైనా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న వారిని గుర్తించి, వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. అదే విధంగా వివాదాలు తలెత్తేందుకు అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి, పోలీసు పికెట్లును ఏర్పాటు చేయాలని, ఆయా గ్రామాల్లో పరిస్థితులను, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలపాలన్నారు. గ్రామాల్లోకి క్రొత్తగా వచ్చే వ్యక్తులను గుర్తించి, వారు గ్రామానికి ఏ పని మీద వచ్చినది, ఎందుకు వచ్చినది తెలుసుకోవాలని, ఆయా అంశాలను పాయింట్ బుక్కుల్లో నమోదు చేయాలన్నారు. స్థానిక నాయకులు పోలీసు స్టేషనుకు వచ్చే ఫిర్యాదులను తమ రాజకీయ అవసరాలకు వాడుకునే అవకాశం ఉన్నందున, ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. ఈ.వి.ఎం.లను భద్రపర్చిన స్ట్రాంగు రూమ్స్ వద్ద మూడంచెల భద్రతను ఇప్పటికే ఏర్పాటు చేసామని, వాటిని నిరంతరం అధికారులు తనిఖీలు చేపట్టి, భద్రతను పర్యవేక్షించాలన్నారు. రాబోయే 15 రోజులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఏ చిన్న సంఘటనను తేలికగా తీసుకోవద్దని, రాజకీయాలకు అతీతంగా పని చేయాలని, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, వివాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న గ్రామాలను, వ్యక్తులను గుర్తించి, ప్రత్యేకంగా నిఘా పెట్టాలని అధికారులను విశాఖపట్నం రేంజ్ డిఐజి శ్రీ విశాల్ గున్ని. ఐపిఎస్ గారు ఆదేశించారు. అనంతరం, ఎన్నికల తరువాత వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదైన కేసులను విశాఖ రేంజ్ డిఐజి సమీక్షించి, ఆయా కేసుల దర్యాప్తు ప్రగతిని సమీక్షించి, దర్యాప్తులో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించి, దర్యాప్తులో చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేసారు. జూన్ 4న జరిగే కౌంటింగు నిర్వహించే కేంద్రాల వద్ద కూడా భద్రత ఏర్పాట్లు చేపట్టాలని, వాటిని జిల్లా ఎస్పీలు ముందుగానే సమీక్షించాలని జిల్లా ఎస్పీలను విశాఖపట్నం రేంజ్ డిఐజి శ్రీ విశాల్ గున్ని ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక , పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ , శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ జి.ఆర్. రాధిక , అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళికృష్ణ , ఎఎస్ఆర్ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా , విజయనగరం అదనపు ఎస్పీలు అస్మా ఫర్వీన్ , శ్రీకాకుళం అదనపు ఎస్పీ ప్రేమ్ కాజల్, పార్వతీపురం మన్యం అదనపు ఎస్పీ ఒ.దిలీప్ కిరణ్, పార్వతీపురం ఎఎస్పీ శ్రీజ సునీల్ షరోన్, ట్రెయినీ ఐపిఎస్ ఎం.జావలి, డిఎస్పీలు పి.శ్రీనివాసరావు, ఆర్.గోవిందరావు, ఎ.ఎస్. చక్రవర్తి, జి.మురళీధర్, జి.వి.కృష్ణారావు, ఎస్.అప్పలరాజు, బి.అప్పారావు, కె.వి.సత్యన్నారాయణ, జి.ఆర్.ఆర్.మోహన్ డి.బాలచంద్రా రెడ్డి, వై.సునీత, జి.నాగేశ్వరరెడ్డి, ట్రైనీ డిఎస్పీలు ఎస్.మహేంద్ర, సిహెచ్. రాజా, పలువురు సిఐలు మరియు ఇతర పోలీసు అధికారులు

# మనిషి ఆరోగ్య రహస్యాలు దాగున్నది ప్రేవుల్లోనే



ఆరోగ్యానికి సంబంధించిన కీలక అంశాలన్నీ శరీరంలోని ప్రేవుల్లో ఇమిడి ఉంటాయంటున్నారు నిపుణులు. తాజా అధ్యయనాల ప్రకారం ఆరోగ్య రహస్యాలు ఇందులోనే దాగున్నాయి. అంటే దీనర్థం ప్రేవులు ఆరోగ్యంగా ఉన్నంతవరకూ మనిషి ఆరోగ్యంగా ఉంటాడు. అక్కడేదైనా సమస్య తలెత్తితే క్రమంగా అనారోగ్య సమస్యలు వెండాడుతాయి.

మనిషి ఎదుర్కొనే వివిధ రకాల సమస్యల్లో చాలావరకూ కడుపు నుంచే మొదలవుతాయి. కడుపు నొప్పి, కడుపు ఉబ్బరం, ఎసిడిటీ, వాంతులు, వికారం, ఆకలి లేకపోవడం ఇలా అన్నింటికీ కారణం ఇదే. దీనికి కారణం గ్యాస్ట్రో ఇంటెస్టైనల్ వ్యవస్థ కడుపులోనే ఉంటుంది. తిన్న ఆహారం జీర్ణానికి ఉపయోగపడే వ్యవస్థ ఇదే. అందుకే అత్యంత కీలకమైందిగా పరిగణిస్తారు. ప్రేవుల్లో తలెత్తే బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. జీర్ణక్రియ, గ్యాస్ట్రో ఇంటెస్టైనల్ వ్యవస్థను బట్టే ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. వీటిలో ఏదైనా సమస్య తలెత్తితే త్వరగా గుర్తించగలిగితే త్వరగా నయమౌతుంది.

దేశంలో 80 శాతం జనాభా హెచ్ పైలేరీతో బాధపడుతున్నారు. ఇదొక బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్. మొత్తం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. వ్యాయామం, డైటింగ్, డైట్ మార్పులు వంటివి చాలా అవసరం. హెచ్ పైలేరీ అనేది ఇతర వ్యాధులకు కారణమౌతుంటుంది. దీనిని ఎంత త్వరగా గుర్తించగలిగితే అంత త్వరగా నయం చేయవచ్చు.

హెచ్ పైలేరీ సోకిన రోగుల్లో సాధారణంగా లక్షణాలు పెద్దగా కన్పించవు. కొన్ని కేసుల్లో సంక్రమణకు కారణం కడుపులో అల్సర్ లేదా ఏదైనా గాయం కావచ్చు. అజీర్తి కూడా కారణం కావచ్చు. దీర్ఘకాలం ఈ సమస్య కొనసాగితే కడుపు కేన్సర్ ముప్పు ఉండవచ్చు. గ్యాస్ట్రిక్ అల్సర్ ఉన్న 50 నుంచి 65 శాతం భారతీయ రోగులు, గ్యాస్ట్రిక్ కేన్సర్ సోకిన 42 నుంచి 75 శాతం రోగుల్లో ఈ సంక్రమణ ఉంటుంది.

హెచ్ పైలేరీ బ్యాక్టీరియా సాధారణంగా చిన్నారుల్లో పదేళ్ల వయస్సులో సోకుతుంది. దీనివల్ల ఎదురయ్యే వ్యాధులు మాత్రం అన్ని వయస్సులకు సోకవచ్చు. వ్యక్తి నుంచి వ్యక్తికి, కాలుష్యపు నీరు, ఆహారం ద్వారా సంక్రమించవచ్చు.

## వేరుశనగ పల్లీలు ఎందుకు తినాలి?



శరీరంలోని భాగాలన్నీ చక్కని సమన్వయంతో పనిచేయాలంటే శక్తి, ప్రొటీన్, ఫాస్ఫరస్, థైమీన్, నియాసిన్ అనే ఐదు పోషకాలూ ఎంతో అవసరం. ఈ ఐదు రకాలూ వేరుశెనగపప్పుల్లో పుష్కలంగా లభ్యమవుతాయి. వేరుశనగపప్పులోని ఆరోగ్య ప్రయోజనాలేమిటో తెలుసుకుందాము.

వేరుశనగ పప్పుల్లో గుండెకు మేలు చేసే కొవ్వుల శాతమే ఎక్కువ. ఇందులోని ప్రొటీన్ శాతం మాంసం, గుడ్లలోకన్నా ఎక్కువ.

పెరిగే పిల్లలకూ గర్భిణులకూ పాలిచ్చే తల్లులకూ ఇవి ఎంతో మంచివి.

వేయించిన తాజా వేరుశనగ గింజల్ని బెల్లం, మేకపాలతో కలిపి ఇస్తే రోగనిరోధకశక్తి పెరుగుతుందట.

హెపటైటిస్, ట్యూబర్క్యులోసిస్ వంటివి రాకుండా వుండాలంటే వేరుశనగ పప్పులు తింటుండాలి.

నెలసరి సమయాల్లో అధిక రక్తస్రావంతో బాధపడే మహిళలు కొంచెం పల్లీలు నానబెట్టి బెల్లంతో కలిపి తింటే ఐరన్‌తో పాటు అన్ని రకాల పోషకాలూ అందుతాయి.

వృద్ధాప్యం దరిచేరకుండా నిత్యయవ్వనంతో ఉండాలంటే వేరుశనగ పల్లీలు తింటుండాలి.

తాజా పచ్చి పల్లీలకు చిటికెడు ఉప్పు రాసి తింటే చిగుళ్లు గట్టిబడి దంతాల్ని సంరక్షిస్తాయి.

# యుక్తవయస్సులో ముఖంపై ముడతలా?



ఎంత వయసు వచ్చినా మనమంతా యవ్వనంగా కనిపించాలని కోరుకుంటాం. దీనికోసం స్కార్ క్రీమ్ రాసుకుని సర్జరీ చేయించుకునేవారూ ఉన్నారు. అయితే ఇటీవల యువతీ, యువకుల ముఖాల్లో కూడా ముడతలు పడుతుండడం బాధాకరం. యుక్తవయసులో కూడా ఈ లక్షణాలు కనిపిస్తాయి. ఇంత చిన్న వయసులోనే ముఖంపై ముడతలు రావడానికి కారణం ఏమిటి? మనం చేసే అన్ని పనుల వల్ల ముఖంలో ముడతలు వస్తాయని తెలుసుకుందాం.

**1. అధిక చక్కెర వినియోగం** : అధ్యయనాల ప్రకారం, అధిక చక్కెర వినియోగం మన చర్మంపై వృద్ధాప్య సంకేతాలు చాలా త్వరగా కనిపిస్తాయి.

చక్కెర మన శరీరంలో గ్లైకేషన్‌కు గురవుతుంది. గ్లైకేషన్ అనేది చక్కెర మరియు ప్రోటీన్లు లేదా లిపిడ్‌ల మధ్య జరిగే రసాయన చర్య. ఇది ప్రోటీన్ పనితీరును ప్రభావితం చేస్తుంది. మరియు చర్మం స్థితిస్థాపకతను బలహీనపరుస్తుంది. ఫలితంగా, ముడతలు కనిపిస్తాయి.

**2. అధిక ఒత్తిడి** : ఈ ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ పోటీ వెనుక ఉన్నారు మరియు తద్వారా మనిషిపై ఒత్తిడి పెరుగుతుంది. స్కూల్, కాలేజీకి వెళ్లే టీనేజర్లలో ముడతలు రావడం సర్వసాధారణం. ఒత్తిడి సమయంలో అడ్రినల్ గ్రంధుల ద్వారా విడుదలయ్యే హార్మోన్లు శరీరంలో వృద్ధాప్య సంకేతాలను కలిగిస్తాయి, అకాల చర్మం ముడుతలతో సహా.

**3. నిద్ర లేకపోవడం** : యుక్తవయసులో పిల్లలకు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు వస్తే చదవడం మానేసి ఈ వార్తాపత్రికల్లోనే మునిగిపోతారు. రాత్రంతా సోషల్ మీడియాలో గడుపుతున్నారు. దీనివల్ల టీనేజర్లలో నిద్రలేమి వస్తుంది. తక్కువ నిద్ర కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. ఇది చర్మంపై ప్రభావం చూపుతుంది మరియు అకాల వృద్ధాప్యాన్ని కలిగిస్తుంది.

**4. సిగరెట్ తాగడం:** సిగరెట్ తాగడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఇది చర్మంపై కూడా ప్రభావం చూపుతుంది. అతిగా స్మోకింగ్ చేయడం వల్ల చర్మం డల్ గా, వృద్ధాప్యంగా కనిపిస్తుంది. పొగలోని సమ్మేళనాలు కూడా కొల్లాజెన్ మొత్తాన్ని తగ్గిస్తాయి. కొల్లాజెన్ బలహీనపడటంతో, చర్మంపై అకాల ముడతలు ఏర్పడతాయి.

**5. అధిక కాలుష్యానికి గురికావడం** : గాలిలోని కాలుష్య కణాలు ఆక్సీకరణ ఒత్తిడిని కలిగిస్తాయి. దీంతో చర్మంపై ముడతలు వస్తాయి. వాయు కాలుష్య కారకాలు ఎలాస్టిన్ మరియు కొల్లాజెన్‌లను దెబ్బతీస్తాయి. ఇది ముడతలు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి బయటికి వెళ్లేటప్పుడు ముఖాన్ని కప్పుకోవడం ద్వారా చర్మ రక్షణ పొందవచ్చు.

**6. పొడి చర్మం** : మనలో చాలా మందికి పొడి చర్మం ఉంటుంది. పొడి చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. లేదంటే చర్మం పగిలిపోయి కనిపిస్తుంది. ఇది దురద మరియు చికాకును కూడా కలిగిస్తుంది. పగిలిన చర్మం తన మెరుపును కోల్పోతుంది. మరియు వయస్సుతో, లక్షణాలు త్వరగా కనిపిస్తాయి. కాబట్టి మాయిశ్చరైజింగ్ క్రీములను అప్లై చేయడం మర్చిపోవద్దు. అలాగే నీళ్లు ఎక్కువగా తాగాలి.

**7. మద్యపానం** : యుక్తవయస్సులో, పిల్లలు మద్యానికి బానిసలుగా మారారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఆల్కహాల్ పొడిని కలిగిస్తుంది ఎందుకంటే ఇది మూత్రవిసర్జన. ఇది చర్మంతో సహా శరీరంలోని వివిధ అవయవాలను డీహైడ్రేట్ చేస్తుంది. అధిక ఆల్కహాల్ తీసుకోవడం వల్ల చర్మం తేమను కోల్పోవడం వల్ల ముడతలు వస్తాయి.

**8. మందులు తీసుకోవడం** : చిన్న వయసులో పిల్లలకు ఎక్కువ డబ్బు ఇవ్వకపోవడానికి కారణం ఉంది. మీ దగ్గర చాలా డబ్బు ఉన్నప్పుడు ఏమి కొనాలి? ఏమీ కొనకూడదని తెలియదు. అలాంటి సమయంలో వారు డ్రగ్స్ తీసుకోవడం వంటి చెడులను నేర్చుకుంటారు. ఔషధ వినియోగం తరచుగా చర్మం వృద్ధాప్యాన్ని పెంచుతుంది. ఇది ఎలాస్టిన్ మరియు కొల్లాజెన్‌లను దెబ్బతీస్తుంది. మరియు చర్మం తేమను ప్రభావితం చేస్తుంది.

# షుగర్ పేషంట్స్ బ్లడ్ షుగర్ లెవెల్‌ని కంట్రోల్ చేయడానికి నిద్రించే ముందు రోజూ ఈ 5 పనులు చేయాలి




మధుమేహం అనేది నయం చేయలేని వ్యాధి, ఇది సమయానికి నియంత్రించబడకపోతే గుండె ఆగిపోవడం, గుండెపోటు, స్ట్రోక్ మరియు చిత్తవైకల్యం వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు రక్తంలో చక్కెర అధికంగా ఉంటుంది. అయితే, ఈ వ్యాధితో ఉన్న గొప్పదనం ఏమిటంటే, సరైన ఆహారం మరియు జీవనశైలి సహాయంతో, ఈ వ్యాధి యొక్క ప్రభావాన్ని తగ్గించవచ్చు.

మధుమేహం తీవ్రమైన వ్యాధి కావచ్చు, కానీ ఆహారాన్ని జాగ్రత్తగా చూసుకుంటే, రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలోకి తీసుకురావడం సులభం అవుతుంది. మీరు డయాబెటిక్ పేషెంట్ అయితే మరియు బ్లడ్ షుగర్ స్థాయిని తగ్గించాలనుకుంటే, పడుకునే ముందు ప్రతిరోజూ ఈ 5 పనులు చేయండి.

**పడుకునే ముందు ఈ 5 పనులు చేయండి**

**1. అర్థరాత్రి అల్పాహారం మానేయండి:** గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడానికి, మీరు చేయవలసిన మొదటి విషయం అర్థరాత్రి అల్పాహారం మానేయడం. రాత్రిపూట ఏదైనా తినడం మానుకోండి, దీని కారణంగా చక్కెర స్థాయి పెరిగే ప్రమాదం ఉంది.

**2. చామంతి టీ:** రోజూ రాత్రి పడుకునే ముందు ఒక కప్పు చామంతి టీ తాగడం అలవాటు చేసుకోండి. ఈ టీలో యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నందున, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో పని చేస్తుంది.

**3. నీళ్లలో నానబెట్టిన బాదంపప్పులు:** ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు నానబెట్టిన 7 బాదంపప్పులను తినడం వల్ల షుగర్ లెవెల్ అదుపులో ఉంటుంది. ట్రిప్టోఫాన్ మరియు మెగ్నీషియం వంటి మూలకాలు బాదంలో ఉంటాయి, ఇవి నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయి. ఇది కాకుండా, ఇది అర్థరాత్రి ఆహార కోరికలను కూడా తగ్గిస్తుంది.

**4. నీటిలో నానబెట్టిన మెంతులు:** మెంతి గింజలలో హైపోగ్లైసిమిక్ లక్షణాలు కనిపిస్తాయి, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒక చెంచా మెంతి గింజలను నీటిలో నానబెట్టి తినాలి.

**5. వజ్రాసనం:** ప్రతి ఒక్కరూ రాత్రి భోజనం చేసిన తర్వాత మరియు నిద్రపోయే ముందు 15 నుండి 20 నిమిషాల వరకు వజ్రాసనంలో కూర్చోవాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా ఈ పనిని రోజూ చేయాలి. ఇది ఆహారం త్వరగా జీర్ణం కావడానికి మరియు రక్త ప్రసరణ మెరుగ్గా ఉండటమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది.

# వాషింగ్ మెషిన్‌ను ఇలా శుభ్రం చేసుకోవాలి



చాలా మంది వాషింగ్ మెషీన్ లో బట్టలు ఉతికేస్తుంటారు తప్పా దానిని శుభ్రంగా ఉంచుకోవడం గురించి పెద్దగా పట్టించుకోరు. వాషింగ్ మెషిన్ ను ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకుంటే దాని సర్వీస్ ఎక్కువ రోజులు వస్తుంది. అలాగే దుమ్ము ధూళి, మురికి పేరుకుపోయి పాడవకుండా ఉంటుంది. మరి వాషింగ్ మెషిన్ ను జాగ్రత్తగా ఎలా చూసుకోవాలి, పాడవకుండా ఉండాలంటే ఎలాంటి టిప్స్ పాటించాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**వాషింగ్ మెషిన్‌ను ఎలా శుభ్రం చేసుకోవాలి:** ఒక కప్పు వెనిగర్, కొద్దిగా బేకింగ్ సోడా వేసి ఆ మిశ్రమాన్ని వాషింగ్ మెషీన్ డిటర్జెంట్ బాక్స్ లో వేసుకోవాలి. ఇప్పుడు వాషింగ్ మెషిన్ లో బట్టలేవీ వేయకుండానే రన్ చేయాలి. అలాగే 5-10 నిమిషాల పాటు రన్ అయ్యాక వాషింగ్ మెషీన్ ఆఫ్ చేసుకోవాలి. వాటర్ డ్రైన్ అయిన తర్వాత శుభ్రమైన క్లాత్ తీసుకుని లోపల డ్రమ్ శుభ్రం చేసుకోవాలి. అలాగే ఫ్రంట్ డోర్ వాషింగ్ మెషిన్లు అయితే డోర్ వద్ద ఆగిన నీటిని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేసుకుంటే పాచి పట్టకుండా ఉంటుంది. తర్వాత డోర్ ఓపెన్ చేసి కాసేపు అలా వదిలేయాలి. ఇలా చేస్తే లోపల తడి పోయి పొడిగా ఉంటుంది.

**డిటర్జెంట్ బాక్స్ శుభ్రం చేసుకోవాలి:** డిటర్జెంట్ బాక్స్ పురుగుల స్వర్గంగా, ఇరుక్కుపోయిన వాషింగ్ పౌడర్ తో అచ్చుగా ఉంటుంది. సాధ్యమైతే, మొత్తం సొరుగును బయటకు తీసి, ఒక పాత టూత్ బ్రష్ తో శుభ్రం చేసుకోవాలి.

**ఫిల్టర్ ను అన్ బ్లాక్ చెయ్యాలి:** ఈ ఫిల్టర్ వెచ్చని మరియు తేమతో కూడి ఉంటుంది కనుక, దీనిలో కూడా పురుగులు ఎక్కువ జమ అవుతాయి. దీనిని ఎప్పటికప్పుడు ఖాళీగా ఉంచాలి. లోపలి చెత్త తీసేయాలి. లోపల జమ అయిన మురికిని అంతా తీసేయాలి.

**వాషింగ్ మెషిన్ జాగ్రత్తగా చూసుకోవడానికి మరిన్ని చిట్కాలు:** వాషింగ్ మెషిన్‌ను గోడకు దగ్గరగా పెట్టకూడదు. దీని వల్ల వెనక ఉండే పైపులు దెబ్బతింటాయి. వాషింగ్ మెషిన్ పైపులు లీకేజీ లేకుండా చూసుకోవాలి. వాషింగ్ మెషిన్లకు పౌడర్లకు బదులు లిక్విడ్ డిటర్జెంట్లు వాడటం మంచిది. పౌడర్లు వాడటం వల్ల అవి మెషిన్ లో పేరుకుపోయే అవకాశాలు ఉంటాయి. వాషింగ్ మెషిన్ లో బట్టలు ఉతికిన తర్వాత డోర్ ఓపెన్ చేసి పెట్టుకోవాలి. దీని వల్ల లోపల తేమ పోయి పొడిగా మారుతుంది. దీని వల్ల బ్యాక్టీరియా వృద్ధి చెందకుండా ఉంటుంది.

# ప్రీ డయాబెటిస్ అంటే?



ఆధునిక జీవన విధానంలో ఎదురయ్యే వివిధ రకాల వ్యాధుల్లో ఒకటి మధుమేహం. జాగ్రత్తగా ఉంటే ఎంత సులభంగా నియంత్రణలో ఉంచవచ్చో..నిర్లక్ష్యం చేస్తే అంతే ప్రమాదకరం. ఎందుకంటే శరీరంలో డయాబెటిస్ ఉంటే అన్ని వ్యాధులు ఎదురౌతాయి.

డయాబెటిస్‌లో ప్రీ డయాబెటిస్ అనేది ప్రమాదకరమంటున్నారు ఆరోగ్య నిపుణులు. రక్తంలో చక్కెర శాతం సాధారణం కంటే ఎక్కువగా ఉన్నప్పుడు ప్రీ డయాబెటిస్ అంటారు. మధుమేహానికి నిర్ధారిత లెవెల్ అంటూ ఉండదు. అందుకే ప్రీ డయాబెటిక్ స్థితిని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు. మధుమేహం ప్రభావం శరీరంలోని అన్ని అంగాలపై దుష్ప్రభావం చూపిస్తుంది. శరీరంలోని అంగాలపై నెగెటివ్ ప్రభావం చూపించే స్థితిని ప్రీ డయాబెటిక్ అంటారు. మధుమేహంలో సాధారణంగా నిర్ధారిత స్థాయి ఉండదు. అందుకే ఎప్పుడూ నిర్లక్ష్యం వహించకూడదు. ప్రీ డయాబెటిస్ అనేది ముందస్తు సూచిక. ప్రీ డయాబెటిక్ ప్రమాద తీవ్రత గురించి తెలుసుకుందాం..

ప్రీ డయాబెటిస్, మధుమేహం రెండింట్లోనూ ఆరోగ్యకరమైన సమస్యలున్నాయి. సాధారణ స్థాయి కంటే గంభీరంగా ఉంటుంది. చాలామంది ఈ పరిస్థితిని తేలిక్గా తీసుకుంటారు. అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటారు. సకాలంలో గుర్తించకపోతే గుండెపోటు, స్ట్రోక్, కిడ్నీ రోగాలకు దారి తీస్తుంది. ప్రీ డయాబెటిస్ లక్షణాలు సాధారణంగానే ఉంటాయి. అలసట, దాహం వేయడం, తరచూ మూత్రానికి వెళ్లడం వంటి లక్షణాలుంటాయి. ఈ లక్షణాలు మీలో కన్పిస్తే కచ్చితంగా ప్రీ డయాబెటిక్ అని అర్థం చేసుకోవచ్చు. వెంటనే వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి.

సకాలంలో పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం. బ్లడ్ షుగర్ లెవెల్స్ తెలుసుకుంటుండాలి. ఒకవేళ బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరుగుతుంటే వెంటనే అప్రమత్తం కావల్సి ఉంటుంది. హెల్తీ ఫుడ్ కూడా చాలా అవసరం. అధిక పంచదార, మసాలా పదార్థాలు తినడం తగ్గించాలి. పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు, ఫైబర్ పదార్థాలు తీసుకోవడం మంచిది.

రోజూ కనీసం 30 నిమిషాలు వాకింగ్ చేయడం అవసరం. బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను నియంత్రించడంలో కీలకంగా ఉపయోగపడుతుంది. అధిక బరువు ఉంటే తగ్గించుకోవాలి. బరువు తగ్గించుకోవడం లేదా బరువు నియంత్రణలో ఉంచుకోవాలంటే హెల్తీ ఫుడ్ అనేది చాలా అవసరం. వ్యాయామం అలవాటు చేసుకోవాలి. ఈ సూచనలు ఎప్పటికప్పుడు పాటిస్తుంటే ప్రీ డయాబెటిక్ పరిస్థితిని నివారించవచ్చు.

# స్థూలకాయ నిర్మూలనకు పింక్ సాల్ట్



ప్రతి భారతీయ కిచెన్‌లో తప్పకుండా వినియోగించే పదార్థాల్లో మసాలా, ఉప్పు, కారం, గరం మసాలా దినుసులు చాలా కీలకం. అన్నింటికంటే ముఖ్యంగా ఉప్పు. శరీరానికి ఉప్పు అవసరమే అయినా ఎలాంటి ఉప్పు తీసుకోవాలి, ఎంత మోతాదులో అనేది చాలా అవసరం. అప్పుడే ఆరోగ్యం ఉంటుంది.

మసాలా పదార్థాలు లేకుండా భారతీయ భోజనం అనేది దాదాపుగా ఉండదు. వీటితో పాటు ఉప్పు అత్యంత కీలకమైంది. సాధారణంగా రెండు మూడు రకాల ఉప్పు వినియోగిస్తుంటారు. కళ్లు ఉప్పు, రాక్ సాల్ట్ లేదా పింక్ సాల్ట్, సాధారణ ఉప్పు. ఈ మూడింట్లో పింక్ సాల్ట్ లేదా సేంథా నమక్ అనేది ఆరోగ్యానికి చాలా మంచిది. పింక్ సాల్ట్, సాధారణ ఉప్పు మధ్య అంతరమేంటి, ఎలాంటి ప్రయోజనాలున్నాయనేది తెలుసుకుందాం. పింక్ సాల్ట్ లేదా రాక్ సాల్ట్‌లో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. పొటాషియం తగిన మోతాదులో తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. గుండె రోగాలు తగ్గుతాయి.

పింక్ సాల్ట్ లేదా రాక్ సాల్ట్‌లో కాల్షియం, పొటాషియం తగిన మోతాదులో ఉంటాయి. ఇవి శరీర బరువు తగ్గించేందుకు అద్భుతంగా పనిచేస్తాయి. ఇందులో ఉండే పోషకాలు స్థూలకాయం సమస్య నుంచి విముక్తి పొందేందుకు దోహద పడతాయి. అంతే కాకుండా డయాబెటిస్ నియంత్రణలో అద్భుతంగా ఉపయోగపడుతుంది. పింక్ సాల్ట్‌లో నైట్రిక్ ఆక్సైడ్ చాలా ఎక్కువగా ఉంటుంది. రక్తంలో షుగర్ లెవెల్స్‌ను నియంత్రిస్తుంది. డయాబెటిస్ రోగులకు పింక్ సాల్ట్ చాలా మంచిది. సురక్షితమైంది.

పింక్ సాల్ట్‌లో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల శరీరానికి ఎనర్జీ లభిస్తుంది. శరీరానికి బలం, శక్తి కలుగుతాయి. రోజంతా పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. అదే సమయంలో ఇందులో ఉండే జింక్ కారణంగా శరీరం ఎదుగుదల, అభివృద్ధి సాధ్యమౌతాయి. ఇమ్యూనిటీని పెంచేందుకు దోహదం చేస్తుంది. ఇందులో ఉండే మెగ్నీషియం, కాల్షియం, ఫాస్ఫరస్ ఎముకలకు బలాన్నిఅందిస్తాయి. బోన్ హెల్త్‌ను మెరుగుపరుస్తుంది. ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యల్ని దూరం చేస్తుంది.

పింక్ సాల్ట్‌లో సల్ఫర్ చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది కూడా ఎముకలను పటిష్టం చేస్తుంది. నిర్ణీత మోతాదులో ఉపయోగిస్తే బోన్ హెల్త్ ఆరోగ్యంగా ఉంటుంది. ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు దూరం చేయవచ్చు. పింక్ సాల్ట్ క్రమం తప్పకుండా ఉపయోగిస్తే జీర్ణక్రియ మెరుగు పడుతుంది.

# హిందీ విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): హిందీ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు స్థానిక ఆదర్శ హిందీ ప్రేమీ మండలి కార్యాలయం లో బుధవారం ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభమయ్యింది. శిబిరాన్ని మాన్సాస్, విజయనగరం ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఆచార్య జివిఎల్ఎన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దేశ రాజ భాష అయిన హిందీ భాషను ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకొని భాష లో ప్రావీణ్యత పొందాలని కోరారు. ఆదర్శ హిందీ ప్రేమీ మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కె ఎస్ ఆర్ కృష్ణారావు మాస్టర్ మాట్లాడుతూ దక్షిణ ప్రాంత హిందీ ప్రచార సభ( చెన్నై) ప్రతి ఏడాది రెండు సార్లు నిర్వహిస్తున్న హిందీ పరీక్షలు అయిన హిందీ పరిచయ్, ప్రాథమిక, మాధ్యమిక, ప్రవేశిక, రాష్ట్ర భాష, రాష్ట్ర భాష విశారద పూర్వార్థ, ఉత్తరార్థ, రాష్ట్ర భాష ప్రవీణ పూర్వార్థ, ఉత్తరార్థ తదితర 9 పరీక్షలకు హాజరయ్యే భీమిలి, తగరపువలస ప్రాంతాల విద్యార్థులకు ప్రతి ఏడాదిమండలి ఆధ్వర్యంలో నిర్వీరమం గా ఉచితం గా శిక్షణ ఇస్తూ వారు ఆయా పరీక్షల్లో ఉత్తమ ఫలితాలతో కృతార్థులు అయ్యేవిధం గా ఆదర్శ హిందీ ప్రేమిమండలి కృషి చేస్తున్నదని దీనిలో భాగం గా ఈ ఏడాది కూడా ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించామని కావున హిందీ విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు.

# లయన్స్ క్లబ్ మరియు తార మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి మరియు దంత పరీక్షలు




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): లయన్ యం.యం. మహేష్, ప్రెసిడెంట్, లయన్ అశోక్ కుమార్ అగర్వాల్, పూర్వ అధ్యక్షులు, శ్రీ.జీ. యస్. వి. మాణిక్యాలరావు, ట్రెజరర్ మరియు లయన్ శ్రీనివాసరావు ఊగ్గిన, తార మసీదు ప్రెసిడెంట్ యం. ఎ. రజాక్, నాగూర్ మీరా, మరియు ఇతర సభ్యుల సమక్షంలో నేడు కంటి మరియు దంత పరీక్షలు నిర్వహణ కార్యక్రమం మంగాపురం కాలనీ తార మసీదులో జరిగింది. పరీక్షల అనంతరం ఉచిత మందులను కూడా అందజేయడం జరిగింది. డాక్టర్ ప్రిస్కిప్షన్ ఆధారంగా, కళ్ళదాలను మరియు ఉచిత కంటి అపరేషన్లు కూడా సమకూర్చడం జరుగుతుందని తెలియజేసారు. ఈ మెడికల క్యాంప్లో సుమారుగా 200 మంది లబ్ధిపొందడం జరిగింది.

డాక్టర్ ఎస్. సంతోషిమాత మరియు డి. రూప, ఏమిరాల్డ్ డెంటల్ హాస్పిటల్, వసంత కృష్ణ, డాక్టర్ రామేశ్వరి, డాక్టర్ గౌతమి రెడ్డి, డాక్టర్ అనీషా గవర్నమెంట్ కంటి ఆసుపత్రి నుంచి, మధీనిష(బాబా) , సెక్రటరీ మరియు వర్కింగా ప్రెసిడెంట్, తారా మసీదు, పాల్గొనడం జరిగింది.

# పెళ్లి కానుకలపై హైకోర్టు సంచలన వ్యాఖ్యలు!



పెళ్లిలో స్వీకరించే కానుకులకు సంబంధించి అలహాబాద్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇందులో భాగంగా... వరకట్న నిషేధ చట్టం, 1961లోని సెక్షన్ 3(2) ప్రకారం వివాహ సమయంలో వధువు లేదా వరుడు స్వీకరించిన బహుమతులకు సంబంధించి జాబితాను నిర్వహించడం చాలా ముఖ్యం అని పేర్కొంది. తద్వారా వరకట్న ఆరోపణలు ఉండవని అభిప్రాయపడింది!

అవును... అలహాబాద్ హైకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పులో... వరకట్న నిషేధ చట్టం, 1961 నుండి ఉత్పన్నమయ్యే అనేక వ్యాజ్యాలు కోర్టులో వస్తున్నాయని.. తద్వారా వివాహ సమయంలో వధువు లేదా వరుడు అందుకున్న బహుమతుల జాబితాను నిర్వహించడం చాలా ముఖ్యం అని పేర్కొంది. ఫలితంగా వరకట్న తప్పుడు కేసులను నిరోధించేందుకు ఇది సహకరిస్తుందని వెల్లడించింది.

న్యాయమూర్తి విక్రమ్ డి. చౌహాన్ తో కూడిన ధర్మాసనం... చట్టంలోని పైన పేర్కొన్న నిబంధన ప్రకారం, కట్నం డిమాండ్ లేకుండా వివాహ సమయంలో ఇచ్చే బహుమతులను జాబితాలో నమోదు చేయవలసి ఉంటుందని.. ఆ జాబితాను తప్పనిసరిగా నమోదు చేస్తూ దానిపై వధువు, వరుడు ఇద్దరూ సంతకం చేయాలని సూచించింది!

కాగా... చట్ట ప్రకారం వరకట్నం ఇవ్వడం లేదా తీసుకున్నా 5 సంవత్సరాల కంటే తక్కువ కాకుండా జైలు శిక్ష, రూ. 15000 కంటే తక్కువ జరిమానా లేదా కట్నం విలువకు సమానమైన మొత్తం, ఏది ఎక్కువైతే అది జరిమానాలను అందిస్తుంది. ఇదే సమయంలో... అదే చట్టంలోని సెక్షన్ 3 (2) ప్రకారం, వధువు వివాహ సమయంలో వరుడి తరపునుంచి ఎటువంటి డిమాండ్ లేకుండా కట్నం తీసుకుంటే పెనాల్టీ వర్తించదు!

# పంజాబ్ చేతిలో చిత్తుగా ఓడిన రాజస్థాన్ రాయల్స్




**గువహటి:** ఇప్పటికే ప్లేఆఫ్స్ బెర్తును దక్కించుకున్న రాజస్థాన్ రాయల్స్.. పంజాబ్ కింగ్స్‌తో నామమాత్రపు మ్యాచ్‌లో తడబడింది. గువహటి వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ చేతిలో 5 వికెట్ల తేడాతో ఓడింది.

ఇరు జట్ల బ్యాటర్లు తడబడి బౌలర్లకు అనుకూలించిన బర్సపర పిచ్‌పై మొదట బ్యాటింగ్ చేసిన రాయల్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 144/9 పరుగులు మాత్రమే చేయగలిగింది. టాపార్డర్ విఫలమైనా 'లోకల్ బాయ్' రియాన్ పరాగ్ (34 బంతుల్లో 48, 6 ఫోర్లు) ఆ జట్టును ఆదుకున్నాడు.

సామ్ కరన్ (2/24), హర్షల్ పటేల్ (2/28), చాహర్ (2/26) రాజస్థాన్‌ను కట్టడిచేశారు. అనంతరం స్వల్ప ఛేదనలో పంజాబ్ కూడా తడబడింది. కానీ బంతితో రాణించిన కెప్టెన్ కరన్,41 బంతుల్లో 63 నాటౌట్, 5 ఫోర్లు, 3 సిక్సర్లు రాణించడంతో ఆ జట్టు 18.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కరన్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.

మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ ఇన్నింగ్స్ నెమ్మదిగా సాగింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (4) తొలి ఓవర్లోనే నిష్క్రమించగా కోహ్లర్ కడ్మోర్ (18) ధాటిగా ఆడలేకపోయాడు. కెప్టెన్ శాంసన్(18) మూడు సిక్సర్లతో దూకుడు మీద కనిపించినా అతడూ ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు.

42 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన పంజాబ్‌ను పరాగ్-అశ్విన్ (19 బంతుల్లో 28, 3 ఫోర్లు, 1 సిక్స్) ఆదుకున్నారు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 50 పరుగులు జోడించారు. పరాగ్ మరోసారి ఆపద్బాం ధవుడి పాత్ర పోషించడంతో రాజస్థాన్ గౌరవప్రదమైన స్కోరుచేసింది. జురెల్ డకౌట్ అవగా పావెల్ (4), ఫెరీరా (7) విఫలమయ్యారు.

స్లో వికెట్‌పై పంజాబ్ బ్యాటర్లు తడబడ్డారు. భారీ హిట్టర్లు కలిగిన పంజాబ్ ఇన్నింగ్స్ నత్తకు నడక నేర్పినట్టు సాగింది. బౌల్ట్ తొలి ఓవర్లోనే ప్రభ్‌సిమ్రన్ (6) వికెట్ కోల్పోయినా 5 ఫోర్లు కొట్టిన రూసో పంజాబ్ స్కోరు వేగాన్ని పెంచే యత్నం చేశాడు.

కానీ అవేశ్ ఖాన్ ఒకే ఓవర్లో రూసో(13 బంతుల్లో 22, 5 ఫోర్లు), శశాంక్ (0)ను ఔట్ చేయగా బెయిర్ స్టో(14)ను చాహల్ పెవిలియన్‌కు పంపాడు. 5-11 ఓవర్ల మధ్య పంజాబ్‌ను రాయల్స్ బౌలర్లు కట్టడి చేయడంతో ఆ జట్టు 31 పరుగులే చేయగలిగింది.

కానీ కెప్టెన్ కరన్, జితేశ్ శర్మ (22) పోరాటం పంజాబ్‌ను పోటీలోకి తెచ్చింది. ఆఖర్లో కాస్త ఉత్కంఠ రేగినా కరన్, అశుతోష్ (17 నాటౌట్) మెరుపులతో పంజాబ్ విజయాన్ని పూర్తిచేశారు.

**రాజస్థాన్:** 20 ఓవర్లలో 144/9 (పరాగ్ 48, అశ్విన్ 28, కరన్ 2/24, హర్షల్ 2/28).

**పంజాబ్:** 18.5 ఓవర్లలో 145/5 (కరన్ 63 నాటౌట్, రూసో 22, అవేశ్ 2/28, చాహల్ 2/31.

# పోలింగ్ సరళిపై పార్టీ శ్రేణులతో సమావేశం

## వైసిపి విజయం సాధిస్తుందని దీమ వ్యక్తం చేసిన కేకే రాజు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జరిగిన ఎన్నికలలో పోలింగ్ సరళి పై పార్టీ శ్రేణులతో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు పార్టీ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్ వారీగా గత ఎన్నికలు మరియు ఈ ఎన్నికలలో పోలైన ఓట్లు వాటిలో మనకు మెజారిటీగా వచ్చే ఓట్లు గురించి తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని దీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలు



ఆంధ్రప్రదేశ్‌లోని పలు ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. 2024-25 విద్యా సంవత్సరానికిగాను ఆరేళ్ల బీటెక్ సమీకృత ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు.

ఒక్కో సెంటర్‌లో 1,000 సీట్లు ఉండగా ఈడబ్ల్యూఎస్ కోటాలో మరో 100 సీట్లు ఉన్నాయి. ఇక ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభంకాగా జూన్ 25వ తేదీని దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీగా నిర్ణయించారు. వీటిలో ఎస్సీలకు 15%, ఎస్టీలకు 6%, బీసీ-ఏకు 7%, బీసీ-బీకి 10%, బీసీ-సీకి 1%, బీసీ-డీకి 7%, బీసీ-ఈకి 4% చొప్పున రిజర్వేషన్ అమలు చేస్తారు. ప్రత్యేక సీట్ల కింద వికలాంగులకు 5%, సైనికోద్యోగుల పిల్లలకు 2%, ఎన్‌సీసీ విద్యార్థులకు 1%, స్పోర్ట్స్ కోటా కింద 0.5%, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కోటా కింద 0.5% రిజర్వేషన్‌క కల్పిస్తారు. అలాగే ప్రతీ కేటగిరీలోనూ 33.33% సీట్లను సమాంతరంగా బాలికలకు కేటాయిస్తారు.

ఈ సీట్లకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 2024లో పదో తరగతి లేదా తత్సమాన పరీక్షలో రెగ్యులర్‌గా ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థుల వయసు 31%-12-%2024 నాటికి 18 ఏళ్లు నిండకుండా ఉండాలి. ఎస్సీ, ఎస్టీ కేటగిరీ అభ్యర్థులకైతే 21 ఏళ్లు నిండకుండా ఉండాలి. ఇక విద్యార్థులను పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా మెరిట్ పద్ధతిలో ప్రవేశాలు కల్పిస్తారు. కాగా ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ హైస్కూళ్లు, మున్సిపల్ హైస్కూళ్లలో చదివిన విద్యార్థులకు వారి మార్కులకు 4% డిప్రెవేషన్ స్కోర్‌ను అదనంగా కలుపుతారు. 85% సీట్లను స్థానికం గాను, మిగిలిన 15% సీట్లను మెరిట్ కోటాలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు కేటాయించారు.

# ప్రభుత్వం నిబంధనలు పాటించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.విజయ పార్వతి, సాలూరులోని ప్రైవేటు ఆసుపత్రులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫిలడెల్ఫియా లేప్రోసీ హాస్పటల్, జ్యోతి హాస్పటల్, మరియూ ఏరియా ఆసుపత్రి సన్ దర్శించి, ప్రభుత్వ నిబంధనలు పాటించలని,రికార్డ్స్ సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వీరితో పాటు డా. శివకుమార్, ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి, ప్రోగ్రాం అధికారి డా.వినోద్, జిల్లా ఆరోగ్యశ్రీ అధికారి డా. అప్పారావు డెమో సన్యాసిరావు పాల్గొన్నారు.

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

## సంజీవని నిధి ద్వారా కిడ్నీ బాధితుడికి రూ.లక్ష ఆర్థిక సాయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పెదగంట్యాడ మండల పరిధిలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వై. సందీప్ కు సంజీవని నిధి (డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్) ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున ఆదేశాల మేరకు విశాఖపట్టణం రెవెన్యూ డివిజన్ అధికారి డి. హుస్సేన్ సాహెబ్ గురువారం సందీప్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. మందులు కొనుగోలు, ఇతర వైద్య ఖర్చుల నిమిత్తం సందీప్ కు ఆర్థిక సహాయం సమకూర్చినట్లు ఆర్డీవో తెలిపారు. ఏపీ రెవెన్యూ జిల్లా అసోసియేషన్ తరఫున అధ్యక్షులు ఎస్.ఎ. త్రినాథరావు జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ముందు హాజరైన సీఎస్, డీజీపీ




ఏపీలో పోలింగ్ రోజున, ఆ తర్వాత కూడా హింస కొనసాగుతుండడం పట్ల కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా స్పందించింది. ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాలను ఢిల్లీకి పిలిపించింది.

ఈసీ ఆదేశాల నేపథ్యంలో సీఎస్, డీజీపీ నేడు ఢిల్లీ వెళ్లారు. ఎన్నికల సంఘం ముందు వ్యక్తిగతంగా హాజరైన జవహర్ రెడ్డి, హరీశ్ కుమార్ గుప్తా రాష్ట్రంలో పరిస్థితులపై వివరణ ఇచ్చారు.

ఏపీలో పోలింగ్ సందర్భంగా, పోలింగ్ అనంతరం హింసను అరికట్టడంలో విఫలమయ్యారంటూ పోలీసులపై తీవ్ర విమర్శలు రావడం తెలిసిందే. సీఎస్ జవహర్ రెడ్డి వ్యవహార సరళిపై ముందు నుంచే విపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, స్వయంగా వచ్చి వివరణ ఇవ్వాలంటూ సీఎస్, డీజీపీలను ఈసీ ఆదేశించడం ఏపీలో పరిస్థితికి అద్దం పడుతోంది.

## హైదరాబాద్‌లో భారీ వర్షం



హైదరాబాద్‌లో భారీ వర్షం కురుస్తోంది. మధ్యాహ్నం వరకు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేసిన వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. రెండు గంటల పాటు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కాబట్టి నగర ప్రజలు ఎవరూ బయటకు రావొద్దని జీహెచ్ఎంసీ హెచ్చరించింది.

ప్రస్తుతం రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బంజారాహిల్స్, కూకట్‌పల్లి, మియాపూర్, జూబ్లీహిల్స్, సోమాజిగూడ, సికింద్రాబాద్, ఖైరతాబాద్, తార్నాక, బేగంపేట్, అల్వాల్, ఉప్పల్, రాంనగర్, కోఠి, మెహిదీపట్నం, మాసబ్‌ట్యాంక్, బేగంబజార్, హైటెక్‌సిటీ, దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బీనగర్ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. వర్షం కారణంగా నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ జామ్ అయింది.


**విశాఖ సమాచారమ్**
**ప్రతులకు, ప్రకటనలకు**
**సెల్: 9393949345,**
**8247526179**


# ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్స్ చుట్టుపక్కల ఒక కిలోమీటర్ పరిధిలో సెక్షన్ 144 అమలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా వ్యాప్తంగా ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన ఈవీఎం బాక్స్ లను శంకరం గ్రామం, కలెక్టరేట్ దగ్గరనున్న ఫ్యూచర్ వరల్డ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లలో భద్రపరచడం జరిగిందనీ జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ తెలిపారు.

బుధవారం ఈ స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల కేంద్ర పోలీస్ బలగాల గార్డును, జిల్లా ఆర్మ్డ్ పోలీస్ గార్డును , సివిల్ పోలీస్ బందోబస్తును పరిశీలించి పలు సూచనలు, ఆదేశాలను జారీ చేయడం జరిగింది. స్ట్రాంగ్ రూమ్ కి నలువైపులా పోలీస్ పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని, మరియు స్ట్రాంగ్ రూముల చుట్టుపక్కల ఒక కిలో మీటర్ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని కావున ప్రజలు ఈ ప్రదేశంలో నలుగురు లేక అంతకన్నా తిరగడం మరియు గుంపులు గుంపులుగా ఉండడం మానుకోవాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్థవంతముగా విధులు నిర్వర్తించాలని, జిల్లాలోని పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలనీ అధికారులకు ఆదేశించారు.

## ఈనెల 17 నుండి 19 వరకు అనకాపల్లిలో శ్రీమతి జ్యోతి సరళ స్మారక కళా పరిషత్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీమతి జ్యోతి సరళ స్మారక కళా పరిషత్తు అనకాపల్లి డైమండ్ హిట్స్ వ్యవస్థాపకులు దాడి వీరభద్రరావు సహకారంతో ఈనెల 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్ల పరిషత్ నిర్వహకులు పి సి హెచ్ నాయుడు తెలిపారు. పోటీలు పట్టణం లోని గవరపాలెం వి.వి.రమణ రైతు భారతి ఓపెన ఎయిర్ థియేటర్లో నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. 17వ తేదీ సాయంత్రం 6 గంటలకు కరణం సురేష్ మెమోరియల్ థియేటర్ వారిచే నాలో న నీవే నాటిక ప్రదర్శించబడుతుంది రచనదర్శకత్వం బొమ్మిడి రామకృష్ణ , 7:30 గంటలకు అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారిచే అమృత హస్తం నాటిక ప్రదర్శించబడుతుంది రచన కావూరి సత్యనారాయణ దర్శకత్వం ఏ హరిబాబు. 18వ తేదీ సాయంత్రం 6 గంటలకు మైత్రి కళానిలయం విజయవాడ వారిచే బంధం నాటిక ప్రదర్శించబడుతుంది రచన మాడుగుల రామకృష్ణ దర్శకత్వం టీవీ పురుషోత్తం. 7:30 గంటలకు ప్రియదర్శిని నెల్లూరు వారిచే నాన్న బాగున్నారు నాటిక రచన దర్శకత్వం జె బి కే మూర్తి., 19వ తేదీ సాయంత్రం 6:30 గంటలకు కళానిభినయ విశాఖపట్నం వారిచే కాశీవాసి రావయ్య నాటిక రచన పిటి మాధవ్ దర్శకత్వం కవి ప్రసాద్, ఏడున్నర గంటలకు హరీష్ క్రియేషన్స్ విజయవాడ వారిచే మనస్సాక్షిం చబడుతుంది. రచన బ్రహ్మానందరావు, దర్శకత్వం కత్తి శ్యాం పసాద్, 9 గంటలకు ప్రత్యేక ప్రదర్శన కళాలహరి విశాఖపట్నం వారిచే అనగనగా ఒక రాజు రచన దాడి వీరభద్రరావు, దర్శకత్వం స్వర్గీయ కే మందులు. కళాభిమానులు పరిషత్ కు వచ్చి నాటికలను తిలకించి విజయవంతం చేయవలసిందిగా నాయుడు కోరారు. -1974-75 ఎస్ హెచ్ స్కూల్ పదవ తరగతి విద్యార్థుల సహకారంతో మూడవ రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్టు నాయుడు తెలిపారు.

## కశింకోట మండలం ఎన్జీ పాలెం వద్ద లారీని ఢీ కొట్టిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు

### ఏడుగురు ప్రయాణికులకు గాయాలు







**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గుడివాడ నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ముందు వెళ్తున్న లారీని ఢీకొన్న ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులకు గాయాలైన సంఘటన గురువారం కసింకోట మండలం నూతన గుంట పాలెం పెట్రోల్బంకు సమీపంలో జాతీయ రహదారిపై జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి కశింకోట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ నుంచి అట్లూరి ట్రావెల్ బస్సు శ్రీకాకుళం వెళుతుండగా మార్గమధ్యలో ఎన్జీ పాలెం సమీపంలో జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామునముందు వెళ్తున్న లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 40 మందిలో ముందు కూర్చున్న ఏడుగురు ప్రయాణికులు గాయపడ్డారు. వీరిలో ఎం ఈశ్వర్, ఎం పెంటారావు, కనుమూరి నాగమూర్తి ముగ్గురు అనకాపల్లి శంకరం చెందినవారు కాగా రేగాని కృష్ణ, ఆర్ అనురాధ ఇద్దరు శ్రీకాకుళం ఎల్ ఎన్ పేటకు చెందిన వారిగా. పోలీసులు తెలిపారు. కాగా ఈ ప్రమాదానికి కారణాలు పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది. క్షతగాత్రులను అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి వైద్య సేవ నిమిత్తం తరలించారు.

## కారులోనే నలిగిన ప్రాణాలు.. రెండు రోజులకు గుర్తింపు



**ముంబయి:** ముంబయిలోని ఘాట్‌కోపర్ వద్ద హోర్డింగ్ కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య 16కు చేరింది. శిథిలాలను తొలగిస్తుండగా.. బుధవారం రాత్రి మరో రెండు మృతదేహాలు బయటపడ్డాయి. ఆ మృతులు.. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విశ్రాంత మేనేజర్ మనోజ్ చన్సోరియా(60), ఆయన భార్య(59)గా పోలీసులు గుర్తించారు.

ముంబయిలోని పలు ప్రాంతాల్లో అకాల వర్షం, ఈదురుగాలులు బీభత్సం సృష్టించడంతో సుమారు 250 టన్నుల బరువున్న హోర్డింగ్ ఒక పెట్రోల్ పంప్‌పై కుప్పకూలిన ఘటన విదితమే. దాంతో దాని కింద దాదాపు 100 మంది చిక్కుకుపోయారు. వారిలో ఈ దంపతులు కూడా ఉన్నారు. ఆ శిథిలాలను తొలగిస్తోన్న తరుణంలో ఒక కారులో వీరి మృతదేహాలను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ముంబయి ఏటీసీలో జనరల్ మేనేజర్ హోదాలో పనిచేసిన చన్సోరియా.. రెండు నెలల క్రితమే పదవీ విరమణ చేశారు. తర్వాత వారు నగరాన్ని వీడి, జబల్‌పూర్‌కు షిఫ్ట్ అయ్యారు. వీసా నిమిత్తం కొద్దిరోజుల క్రితం వారు ఇక్కడకు వచ్చారని బంధువులు తెలిపారు. పని పూర్తి చేసుకొని జబల్‌పూర్ వెళ్తుండగా.. పెట్రోల్ ఫిల్ చేసుకునేందుకు బంక్ వద్ద కారు ఆపిన సమయంలోనే మృత్యువు వారిని కబళించింది.

అయితే రెండు రోజులుగా తల్లిదండ్రులు తన ఫోన్ ఎత్తకపోవడంతో అమెరికాలో ఉన్న వారి కుమారుడు ఆందోళన గురయ్యాడు. ఇక్కడ ఉన్న బంధువులను అప్రమత్తం చేయడంతో.. వారు మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే వారి దుర్మరణం వార్త తెలిసింది. ఇక ఈ ఘటనలో 41 మంది గాయపడ్డారు. ఈ బిల్‌బోర్డు యజమాని భవేశ్ భిండే అత్యాశ, అధికారుల నిర్లక్ష్యం ఈ ప్రమాదానికి కారణంగా కనిపిస్తోందంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 40%౹%40 ఉండాల్సిన ఈ ఇనుప హోర్డింగ్‌ను ఏకంగా 120%౹%120 సైజులో చేయించారు. ఇది లిమ్కాబుక్ ఆఫ్ రికార్డు ఎక్కే సైజని ఓ ఆంగ్లపత్రిక పేర్కొంది. సహాయక చర్యలు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.

## గజల్

దివ్యప్రేమ వాహినిగా..
తెలిసిచూడు నీగుండెను..!
శాంతిపూర్ణ కుంభమదే..
ఆగిచూడు నీగుండెను..!

నీతులేవా ఎన్నైనా..చెప్పవచ్చు ఎవరైనా..
చెలిమిపూల తోటలాగ.. పెంచిచూడు నీగుండెను..!

ఎవ్వరేమి వ్రాస్తేనేం..ఆచరించి చూపిరేమి..
కరుణపూర్ణ మేఘంలా..తలచిచూడు నీగుండెను..!

పంచదగిన ధనమంటే..ఆత్మీయత ఓనేస్తం..
చైతన్యపు తీర్థమదే..తడిచిచూడు నీగుండెను..!

ప్రాణదీప రహస్యాల..ఆలయమది ఇంకెక్కడ..
నిర్నిద్రాంకిత తపస్వి..నిలిచిచూడు నీగుండెను..!

జననమరణ చక్రాంకిత..నిత్యరుధిర వాటికయే..
వాంఛాసుమ రాశిసాక్షి..సరసిచూడు నీగుండెను..!

మాధవప్రియ గజళ్ళ నది..పొంగించే జాణతనే..
మౌనరాగ సుధానిధియె..మీటిచూడు నీగుండెను..!

## 'ఏపీలో శాంతి నెలకొనాలని కోరుకుంటున్నా'



ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల తర్వాత హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఇదే విషయమై నటుడు నరేశ్ తాజాగా 'ఎక్స్' (ట్విటర్) వేదికగా స్పందించారు. తాను ఊహించినట్లుగానే ఏపీలో అధికార మార్పిడికి ముందు రక్తపాతం జరిగిందని ఆయన ట్వీట్ చేశారు. "ఏపీలో ఎన్నికల పోరు ముగిసింది. ఓటర్లు తీర్పు ఇచ్చారు. ప్రజలకు అత్యంత ఇష్టమైన నాయకులు గెలవాలని కోరుకుంటున్నాను. అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఆందోళనకర పరిస్థితులు తొలిగిపోయి శాంతి నెలకొనాలని కోరుకుంటున్నా" అని నరేశ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇప్పుడీ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇక ఆయన పలు సందర్భాల్లో కూటమికి మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. ఏపీలో అధికార మార్పిడికి ముందు రక్తపాతం జరుగుతుందని గతంలో నరేశ్ ట్వీట్ చేశారు. "రాష్ట్రంలో అధికార మార్పిడికి ముందు పెద్ద రక్తపాతం జరిగే అవకాశం ఎక్కువగా ఉందని నా నమ్మకం" అంటూ ఆయన ట్వీట్ చేశారు. అప్పుడు నరేశ్ చేసిన ట్వీట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ మాధవికి ఏయూ డాక్టరేట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధక విద్యార్థిని, విశాఖలో మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఐ. మాధవికి డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు ఎల్. ఎస్.వి. ప్రసాద్ పర్యవేక్షణలో డీజిల్ ఇంజన్ల లో ఉద్గారాలను తగ్గిస్తూ వాటి సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. బయో డీజిల్ లో టైటానియం నానో పార్టికల్స్ ను జోడించి ఇంధనంగా ఉపయోగించి ఈ పరిశోధనను నిర్వహించారు. ఏ.యూ ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిటిసి డాక్టర్ జి.సి రాజారత్నం, ఏ.ఓ ఐ. రఘు బాబు పాల్గొని మాధవిని అభినందించారు. ఈ సందర్భంగా విభాగ ఆచార్యులు, పరిశోదకులు విద్యార్థులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవికి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 22న స్వామివారి నృసింహ జయంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం నందు శ్రీ స్వామివారి నృసింహ జయంతి స్వామి వారి జన్మ నక్షత్రం ఒకే రోజున వచ్చినందున ఈనెల 22వ తేదీన స్వామి వారి నృసింహజయంతి స్వాతి హోమంఅత్యంత వైభవముగా జరుగును .స్వాతి హోమంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొనే భక్తులు ఆన్లైన్లో www.aptemples.ap.gov.in వెబ్ సైట్ ద్వారా 2500 /- రూబీ టికెట్ కొనుగోలు చేసి పరోక్షంగా గాని ప్రత్యక్షంగా గాని పాల్గొనవచ్చును .

ప్రత్యక్షంగా వచ్చే భక్తులు సౌకర్యార్థం కొండపైన పి ఆర్ ఓ ఆఫీస్ నందు టికెట్లు ఇవ్వబడును.

## మహానాడు వాయిదా

ఈనెల 27, 28న జరగాల్సిన టీడీపీ మహానాడు వాయిదా

జూన్ 4న ఎన్నికల ఫలితాలు, ప్రభుత్వం ఏర్పాటు హడావుడి ఉండటంతో వాయిదా

మహానాడు మాదిరిగా అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ కు నివాళులు, పార్టీ జెండాల ఎగురవేత, రక్తదాన శిబిరాలు ఉంటాయన్న చంద్రబాబు.

మహానాడు నిర్వహణ తేదీలు త్వరలో వెల్లడిస్తామన్న చంద్రబాబు.

## దివంగత మాజీ సర్పంచ్ సాలాపు కి నివాళులర్పించిన నీలబాబు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సాలాపు వానిపాలెం మాజీ సర్పంచ్ స్వర్గీయ సాలాపు సత్యనారాయణ మూడవ వర్ధంతి కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మాధంశెట్టి నీలబాబు హాజరై మాజీ సర్పంచి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలబాబు మాట్లాడుతూ.. సాలాపు వానిపాలెం సర్పంచ్ గా గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారని, రామాలయం పునర్నిర్మాణానికి వారు శక్తివంచన లేకుండా అభివృద్ధికి దోహదపడ్డారని వారు లేని లోటు తీర్చలేనిదని కొనియాడారు, ఈ కార్యక్రమంలో సాలాపు మోహన్,సాలాపు చిన్న వెంకటరమణ గొర్లి గోవింద ఎస్ఎం నాయుడు సాలాపు ఈశ్వర్ సాలాపు అప్పారావు గల్లా వెంకట అప్పారావు సాలాపు వెంకట అప్పారావు సాలాపు తాతారావు తదితరులు పాల్గొన్నారు.



## భారత బుడతడి నిజాయతీకి దుబాయ్ పోలీసుల ఫిదా!



దుబాయ్ లో నివసిస్తున్న ఓ భారత బుడతడి నిజాయతీ, చిత్తశుద్ధికి దుబాయ్ పోలీసులు ఫిదా అయ్యారు. రోడ్డుపై ఓ విదేశీ పర్యాటకుడు పోగొట్టుకున్న వాచ్ ను ఆ బాలుడు తెచ్చివ్వడంతో అతన్ని ప్రత్యేకంగా అభినందించారు. బాలుడికి అవార్డు అందజేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోను దుబాయ్ పోలీసు శాఖ 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసింది.

ముహమ్మద్ అయాన్ యూనిస్ అనే భారతీయ బాలుడి కుటుంబం దుబాయ్ లో నివసిస్తోంది. తండ్రితో కలసి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న యూనిస్ కు ఓ వాచ్ కనిపించింది.

దీంతో దాన్ని తీసుకొని సమీపంలోని పోలీసు స్టేషన్ లో అప్పగించాడు. దీనిపై పోలీసులు ఆరా తీయగా ఇటీవల దుబాయ్ పర్యటనకు వచ్చిన ఓ విదేశీ పర్యాటకుడు వాచ్ పోగొట్టుకున్నట్లు వెల్లడైంది.

స్వదేశానికి తిరిగి వెళ్లే ముందు అతను ఫిర్యాదు చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఆ వాచ్ ను తిరిగి అతనికి పంపే ఏర్పాటు చేశారు.

అలాగే తనకు దొరికిన వాచ్ ను నిజాయతీగా అప్పగించినందుకు బాలుడిని ప్రశంసిస్తూ ఓ అవార్డు అందించారు. ఈ కార్యక్రమంలో దుబాయ్ పర్యాటక పోలీసు శాఖకు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ ముహమ్మద్ అబ్దుల్ రహ్మాన్, కెప్టెన్ షహాబ్ అల్ సాదీ పాల్గొన్నారు.

యూఏఈ ప్రజలు పాటించే నైతిక విలువలకు, పోలీసులు అమలు చేసే భద్రతా ప్రమాణాలకు ఇదో నిదర్శనమని దుబాయ్ పోలీసు శాఖ 'ఎక్స్'లో పేర్కొంది. యూనిస్ నిజాయతీని నెటిజన్లు ప్రశంసించారు.

## మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు హౌస్ అరెస్ట్



పల్నాడు: జిల్లాలో 144 సెక్షన్ నేపథ్యంలో గుంటూరులో టీడీపీ కీలక నేతలను హౌస్ అరెస్టు చేశారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, టీడీపీ అభ్యర్థులు జూలకంటి బ్రహ్మారెడ్డి, యరపతినేని శ్రీనివాసరావులను హౌస్ అరెస్టు చేశారు. ఇలా చేయడం సరికాదని నక్కా ఆనందబాబు అన్నారు. మాచర్ల అల్లర్లపై తెలుగుదేశం అధినేత చంద్రబాబు కమిటీ ఏర్పాటు చేశారని, అందులో సభ్యుడుగా ఉన్న ఆనంద బాబు ఉన్నారు. ఈ క్రమంలో మాచర్ల పరామర్శలకు వెళ్లకుండా ఆయనను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ పోలీసులు ఇంకా వింతపోకడలు మానుకోవడంలేదని, త్వరలోనే మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని వాళ్లకు చెప్పినట్లు తెలిపారు. హింసాత్మక ఘటనలు ఎక్కడ జరుగుతున్నాయి. ఎవరు ప్రేరేపిస్తున్నారు.

పక్క జిల్లాల నుంచి గుండాలు, సంఘ విద్రోహశక్తులను రప్పించి గొడవలు సృష్టిస్తున్నారని.. వాళ్లపై పోలీసులు యాక్షన్ తీసుకోకుండా.. శాంతి భద్రతలు పరిరక్షించకుండా.. మమ్మలి హౌస్ అరెస్టు చేయడమేంటని ఆయన ప్రశ్నించారు. సంఘ విద్రోహశక్తులంతా పల్నాడు జిల్లాలో ఉన్నారని, వైసీపీ నేతలుగా చెలామణి అవుతున్నారని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వీటన్నింటిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని నక్కా ఆనందబాబు హెచ్చరించారు.

## కన్నబాబురాజును కలిసిన పెదపల్లి వైసీపీ యువ నాయకులు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యువి రమణమూర్తి రాజు(కన్నబాబు)ను ఆ పార్టీకి చెందిన పెద్దపల్లి యువ నాయకులు గురువారం నాడు అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ వద్ద గల ఆయన నివాసంలో కలిశారు. సోమవారం నాడు పెదపల్లి పోలింగ్ బూత్ లలో పోలింగ్ జరిగిన సరళిని ఆయనకు వివరించారు.ఈ సందర్భంగా కన్నబాబు రాజు మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ వచ్చినప్పటి నుంచి పోలింగ్ అయ్యే వరకు నిర్విరామంగా కష్టపడ్డ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే మూడు పర్యాయాలు యలమంచిలి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పని చేసిన ఆయన వరుసగా నాలుగోసారి కూడా గెలవబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సోమలింగపాలెం గ్రామానికి చెందిన సచివాలయ కన్వీనర్ కర్రి శివ,పెద్దపల్లి యువ నాయకులు దాసరి గణేష్,బొద్దపు ఎర్రయ్యనాయుడు, బొద్దపు తులసీరావు,పడాల నాగేష్, సిగిరెడ్డి దుర్గ, బొద్దపు నానాజీ,మరిశా గణేష్, బొద్దపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### బయో అగ్రి ఇన్‌పుట్స్ బ్రాండ్ అయిన ఇనెరా తమ బ్రాండ్ అంబాసిడర్‌గా

## ఎంఎస్ ధోనిని ఎంపిక చేసుకుంది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇనెరా - వ్యవసాయ జీవశాస్త్రాలను అభివృద్ధి చేస్తున్న సుదీర్ఘ అనుభవం గల R&D బయోసైన్స్ సంస్థ, ఎంఎస్ ధోనిని తమ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా, ధోని ప్రజలలో సుస్థిరమైన వ్యవసాయ బయో ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ పరివర్తనకు మద్దతును అందిస్తారు.

ఈ సహకారాన్ని గురించి స్పందిస్తూ ధోనీ ఇలా అన్నారు, రసాయన రహిత వ్యవసాయం సాదించడం ఇనెరా ఉత్పతులు యొక్క లక్ష్యం , ఇనెరా తో పాటు నేను కుడా ఈ మార్పు కోసం పనిచేస్తున్నందుకు గర్వపడుతున్నాను. వ్యవసాయం ఎల్లప్పుడూ నా మనసుకు దగ్గరగా ఉంటుంది మరియు ఇనెరా అందించే గొప్ప పనితీరు గల ఉత్పత్తులను ఉపయోగించి ప్రగతిశీల వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా నేను లక్షలాది మంది రైతులకు స్ఫూర్తినిచ్చేందుకు ఎదురు చూస్తున్నాను."

వ్యవసాయంలో రసాయనిక ఉత్పత్తులకు సుస్థిర ప్రత్యామ్నాయాలుగా వ్యవసాయ జీవశాస్త్రాలు ప్రపంచవ్యాప్తంగా పట్టు సాధిస్తున్నాయి. కఠినమైన పర్యావరణ నిబంధనలు మరియు సేంద్రియ ఉత్పత్తులకు పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్ కారణంగా, ఉత్తర అమెరికా మరియు ఐరోపా వంటి ప్రాంతాలు వీటిని అమలుచేస్తూ ఆసియా-పసిఫిక్ మరియు లాటిన్ అమెరికాలో గణనీయమైన వృద్ధిని సాధిస్తున్నాయి.

ఇటీవల భారత ప్రభుత్వం చేపట్టిన పరంపరాగత్ కృషి వికాస్ యోజన వంటి విధాన కార్యక్రమాలు బయో ఇన్‌పుట్‌లను ప్రోత్సహించడం మరియు వాటిని ఉపయోగించడానికి రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించడం లక్ష్యంగా నిర్దేశించుకున్నాయి. అయితే, బయో ఉత్పత్తులను ఉపయోగించే విషయంగా భారతదేశం ఆసక్తిని చూపుతున్నా, ఉత్పత్తి దృక్కోణంలో ఇప్పటికీ కొంత అంతరం ఉంది. సాంప్రదాయిక బయో ఉత్పత్తుల నిల్వ ఉండే కాలం & సమర్థతపరంగా సమస్యలను కలిగి ఉండి తరచూ పనితీరు మరియు ప్రభావం పరంగా పరిమితం చేయబడతాయి.

బయోఫెర్టిలైజర్స్, బయోస్టిమ్యులెంట్‌లు మరియు బయో కంట్రోల్‌లను కలిగి ఉన్న ఉత్పత్తి శ్రేణితో సస్య రక్షణ & భద్రత కోసం ఇనెరా సుస్థిరమైన పరిష్కారాలను అందిస్తుంది.

# 'సంచిక' వెబ్ పత్రికలో నా వ్యాసం

## తెలుగుకు కవిత్వం అవసరమేనా?

ఒక కళలో కళాకారులం ఔదాం అనుకునేవాళ్లు ఆ కళను అభ్యసిస్తారు. ఆ కళలోని ప్రాథమిక అంశాల్ని నేర్చుకుంటారు. గానకళను తీసుకుంటే తాళం, స్వరం వీటిని కొన్నాళ్లు సాధన చేసి వాటికి మాలిమి అవుతారు. అలా తొలిగా మాలిమి అయ్యాకే మలిదశలోకి అడుగు పడుతుంది. అలాంటి అవసరం లేనివాళ్లు తెలుగు కవులు! కళను నేర్చుకున్నాకే కళాకారులు అవుతారు. ఏమీ నేర్చుకోకుండానే తెలుగులో కవులు, గొప్పకవులు అయిపోవచ్చు! కవి తన మొదటి వాక్యంతోనే మేధావి అయిపోతాడుబీ ఆకాశం నుంచి ఊడిపడ్డవాడు అయిపోతాడు. తెలుగు కవి తానొక మామూలు మనిషినని అనుకోడు. విశ్వంలోనే తానొక విశిష్టమైన వ్యక్తిని అని, తానొక మేధావిని అని ఊహించుకోవడం కాదు నిర్ణయించుకుంటాడు. తెలుగు కవికి విషయాల్ని తెలుసుకోవడమూ, లోకజ్ఞానమూ అక్కర్లేదు. ఇవాళ తెలుగు కవికి తెలుగును కూడా చదువుకోవాల్సిన అవసరం లేదు!

ఏ కళాకారుడికైనా కళ పరమైన తెలివిడి ఉండాలి. తెలుగు కవికి తెలివిడి అక్కర్లేదు. తెలుగు కవికి తెలివిడిపై ఆలోచన లేదు. అందుకే హైకు, రుబాయీ, గజల్ వంటి ప్రక్రియలు తెలుగు కవికి పట్టుబడలేదు. తెలుగు కవి హైకును పట్టుకోవడం తెలియక చేజార్చుకుని ఛిద్రం చేసేశాడు. తెలుగు కవి రుబాయీని అందుకోలేకపోయాడుబీ రూబాయీ అనుకుని దేన్నో రాస్తున్నాడు. ప్రక్రియ పరంగా రుబాయీకి ఉండాల్సిన లక్షణాలు తెలియకపోవడమే కాదు 'రుబాయీ' అన్న ప్రక్రియ పేరు కూడా సరిగ్గా రాయడం తెలియని తెలుగు కవి 'రుబాయి' అని ఏదో రాసేస్తే సారస్వత పరిషత్తులు పురస్కారాలు ఇచ్చేస్తాయి. గజల్ కాని అజల్ తెలుగులో గజల్‌గా చలామణిలో ఉంది. తెలుగులో ఎప్పుడో విదూషకత్వమైపోయిన గజల్ ఇప్పుడు వికారం కూడా ఐపోయింది. ఏది గజలో తెలియనివాడు, గజల్ ఆకృతిపై ప్రాథమికమైన ఎరుక కూడా లేనివాడు తెలుగులో సుప్రసిద్ధ గజల్ పరిశోధకుడు, గురువు, ఎన్‌సైక్లోపీడిఅ ఐపోయాడు. వాక్యాలు రాయడం కూడా చాతకానివాళ్లు గజల్ రాణులు, రాజులు. నేరగాళ్లు గజల్ అంటూ అరుస్తున్నారు. గజల్ ఇవాళ తెలుగు భాషనే ధ్వంసం చేసేసింది. ప్రపంచంలో ఒక విదేశీ కవితా ప్రక్రియవల్ల ఒక భాషే ధ్వంసం అవడం అన్నది గజల్‌వల్ల తెలుగు భాష విషయంలో జరిగింది. తెలుగు చావుకు వచ్చింది గజల్.

ఏది ప్రక్రియ అవుతుందో తెలుగు కవికి, విశ్లేషకుడికి తెలియదు. మరే భాషలోనూ లేని విధంగా తెలుగుకు ప్రక్రియల వెర్రెక్కింది. తెలుగులో కుల కవితా ప్రక్రియలు కూడా వచ్చేశాయి. ఏ అభివ్యక్తైనా వాక్యంగానే ఉంటుంది. అసలు వాక్యమే అవని మూడు, నాలుగు పొడిపదాలు నానో, తళుకు పేర్లతో కవితా ప్రక్రియలైపోయిన వికృతం తెలుగులో చోటు చేసుకుంది. నాని, రెక్క, మొగ్గ, రవ్వ వంటివి ప్రక్రియలు కానేకావు అన్న చదువు, తెలివి తెలుగు కవికి, విమర్శకుడికి లేవు. జంతికలు, చక్రకేళీలు, పూతరేకులు పేర్లతో చెత్తాచెదారాన్ని కూడా ప్రక్రియలు అని తెలుగులో అంటారు. "తెలుగులో ఉన్నన్ని ప్రక్రియలు మరే భాషలోనూ లేవు" అని మేధావులైన తెలుగు కవి, విమర్శకులు అంటూంటారు. తెలుగు కవులకులాగా ఇతర భాషల కవులకు మతి పగిలిపోలేదు కాబట్టి మరే భాషలోనూ తెలుగులో ఉన్నట్టుగా ప్రక్రియల వెర్రి లేదు.

తెలుగు కవిత్వాన్ని కమ్యూనిజమ్ చావుదెబ్బ కొట్టింది. కమ్యూనిజమ్ దెబ్బకు తెలుగు కవిత్వం చెల్లాచెదురు ఐపోయింది. కొన్ని దశాబ్దుల క్రితం తెలుగులో దిగంబర, విప్లవ కవితా ధోరణులు రావడం అటు తరువాతే ఏ భాషలోనూ లేని రీతిలో తెలుగులో కవిత్వం వికలం అవుతూండడం అర్థం చేసుకోవాల్సిన పరిణామం. మొదట్లో దిగంబర, విప్లవ కవితా ధోరణుల్ని సమర్థించినవాళ్లు సైతం కొన్ని దశాబ్దుల తరువాత తెలుగు కవిత్వానికి అవి పెనుకీడు చేశాయని గ్రహించారు. పెద్దశాతం దిగంబర, విప్లవ కవులే తరువాతి రోజుల్లో తప్పు తెలుసుకుని తమ పంథాను మార్చేసుకున్నారు. కానీ అప్పటికే పరిస్థితి చెయ్యి దాటిపోయింది. దిగంబర, విప్లవ ధోరణుల కాలం నుంచీ తెలుగు కవిత్వం నుసి అవుతూండడం స్పష్టంగా తెలుస్తోంది.

తెలుగులో ఆరు దశాబ్దుల క్రితమే పిహెచ్.డి. వ్యాసాలు అమ్మబడ్డాయి, కొనుక్కోబడ్డాయి. ఆ పిహెచ్.డి. వ్యాసాలతో పెద్ద స్థాయి అధ్యాపకులు, ప్రముఖ కవులు, విమర్శకులు ఐపోయినవాళ్లు ఉన్నారు. తెలుగులో కవిత్వం కుళ్లిపోవడానికి వాళ్లు ముఖ్యమైన కారణాలు. వాళ్లు తెలుగు భాషను కూడా నాశనం చేసేశారు. ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి.ల వాళ్లు, అధ్యాపకులు, కవులు, విమర్శకులు, పరిశోధకులు మూకుమ్మడిగా తెలుగు కవిత్వంపై దండయాత్ర చేశారు, చేస్తున్నారుబీ తెలుగు కవిత్వాన్ని నాశనం చేశారు, చేస్తున్నారు.

చీటి పాటలు పాడుకుని ఆ డబ్బుతో విదేశాలకు పారిపోయినవాళ్లు, అనైతికంగా మరొకరి భార్యను లేవదీసుకునిపోయినవాళ్లు, పోలీస్ ఉన్నతాధికారుల కాళ్లుపట్టుకుని శిక్షలు తప్పించుకున్నవాళ్లు, కావాల్సిన వాటిని నప్పె చేసేవాళ్లు, ఎవరి చేతో రాయించుకుని తమ పేర్లు వేసుకునేవాళ్లు, గోడ మీద పిల్లులు, కోర్టుల ద్వారా చట్టపరంగా నిరాకరించబడ్డవాళ్లు, తప్పుడు పనులు చేసి రాత్రికి రాత్రి ఉరు వదిలి పారిపోయినవాళ్లు, పురస్కారాలు ఇప్పించే బ్రోకర్లు కవులుగా, ప్రముఖ కవులుగా తెలుగులో తచ్చాడుతున్నారు. తెలుగు కవయిత్రులు రాసే అశ్లీలానికి సాటి, పోటీ ఏ ఇతర భాషలోనూ ఉండవు. చదువు, తెలివిడి, ప్రతిభ, విజ్ఞత, నీతి, నిజాయితి, సభ్యత, వాస్తవాలు వీటితో పని లేనివాళ్లు తెలుగు కవులు, విమర్శకులు. అక్షరానికీ మాత్రకూ తేడా తెలియని విద్వత్తుతో దేన్ని పడితే దాన్ని కవిత్వం అని అంటూ, కవితా ప్రక్రియ అని అంటూ, కవితా విశ్లేషణ అంటూ ఊసుపోక కోసం ఊరికే ఊగిపోతున్నారు తెలుగు విశ్లేషకులు. ఏ కళకైనా కళా సంస్కారం ఉంటుంది. అది తెలుగు కవిత్వంలో లేకుండాపోయింది.

"ఈ దశాబ్దపు ఉత్తమ కవి ఇతడే", "విశిష్టమైన కవిత్వం అంటే ఇదే" వంటి అజ్ఞానం మాటలు, అనర్థం మాటలు తెలుగులో వినిపిస్తూంటాయి. తాగుబోతుల పేలాపనలకు తెలుగు కవిత్వంలో పెద్దపీట వేశారు. ఆ పేలాపనలు విశ్లేషణలు, విమర్శలు, ముందుమాటలు అయ్యాయి. డబ్బు కోసం, మందు కోసం, ఇతర లాభాల కోసం ముందుమాటలు రాసిన ప్రముఖ కవులున్నారు.

కవులు, విమర్శకులవల్ల కవిత్వం ప్రజలకు దూరమైపోయింది. కొన్ని దశాబ్దులుగా తెలుగులో కవులు కవిత్వాన్ని కాటేస్తున్నారుబీ విమర్శకులు విషం విశిష్టమైందని ప్రచారం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో తెలుగు కవులు, విశ్లేషకులు మానసిక రోగులేమో అని భయం వేస్తూ ఉంటుంది.

కృతకత్వంవల్ల, పేలిపోయిన భావాలవల్ల, వక్రతవల్ల, ముక్కలైపోయిన శైలివల్ల, విశ్లేషణల శ్లేష్మంవల్ల, చదువు, ప్రతిభ లేని కవులు, విశ్లేషకులవల్ల, అసహ్య, అపాయకర సంగమాలవల్ల, అధ్వాన్న సమ్మేళనాలవల్ల, అనైతికతవల్ల తెలుగు కవిత్వానికి హాని జరుగుతూండడం కాదు పెనుమోతాదులో హననమే జరుగుతోంది. కవులు, విమర్శకులు, పరిశోధకులు అన్న పలకల్ని మెడల్లో వేసుకుని ఉన్న తెలుగు వృద్ధుల్ని చూసి సభ్య సమాజం చాలకాలం క్రితమే తల తిప్పేసుకుంది. తెలుగు కవిత్వాన్ని ముసలి ముప్పు కమ్మేసింది.

"మేం ముస్లిం వాదులం, మేం దళిత వాదులం, మేం బహుజన వాదులం, మేం క్రైస్తవ వాదులం" అని చెప్పుకునే ఇతర కళాకారులు ఉండరు. కానీ తెలుగు కవులు చాతకానితనంతో కవిత్వానికి వాదాల చెద పట్టించారు. వాదాల చెద పట్టలేదు కాబట్టే ఇతర కళల్లో మేలిమి, జనరంజకత్వం పుష్కలంగా ఉన్నాయి, ఉంటాయి. కులోన్మాదులు, మతోన్మాదులు, వాదోన్మాదులు, సమాజానికి, ప్రజలకు పొసగని విద్వేషవాదులు, సమాజంలోని పెద్దశాతం ప్రజలకు వ్యతిరేకులు తెలుగులో కవులు అయ్యారు. తెలుగు కవులు మానసిక బానిసలై విదేశీ మతాల్ని, విదేశీ విధ్వంసక భావజాలాల్ని నెత్తిమీద పెట్టుకుని మోస్తున్నారు. ప్రజా సంస్కృతికి, ప్రజాభీష్టానికి విరుద్ధంగా, అన్ని రకాలుగానూ పెద్దశాతం ప్రజలకు విరుద్ధంగా కవిత్వం పేరుతో కుట్ర జరుగుతోంది. కవిత్వం పేరుతో జన జీవనంపై, సమాజంపై దాడి జరుగుతోంది. జాతి వ్యతిరేకత, జాతీయతా వ్యతిరేకత, దేశ వ్యతిరేకత, ప్రజాస్వామ్య వ్యతిరేకత, ప్రజా ప్రభుత్వ వ్యతిరేకతలతో తెలుగు కవిత్వం ప్రమాదకరంగా ఉంది.

పురస్కారాలు తెలుగు కవిత్వానికి ఔతున్న తీవ్రమైన గాయాలు. హాస్యాస్పదంగా ఎవరుపడితే వాళ్లు జాతీయ పురస్కారాలు ఇచ్చేస్తూంటారు. వందో, రెండు వందలో ప్రతులు అచ్చయ్యే ఒక పత్రిక జాతీయ పురస్కారాలు ఇచ్చేస్తుంది. ఏదో బృందం జాతీయ పురస్కారాలు ఇచ్చేస్తుంది. స్థితి, గతి, మతి లేని కొందరు అటువంటి పురస్కారాల కోసమూ వెంపర్లాడుతూండడం దయనీయం. అమ్ముడుపోయిన నిర్ణేతలవల్ల, పైరవీలవల్ల అకాడెమీల పురస్కారాలు విలువ లేనివైపోయాయిబీ అవి తెలుగుకు జరుగుతున్న అవమానాలు ఔతున్నాయి. కావాల్సినవాళ్లు అడుక్కుంటే నిర్ణేతలు ఏ లబ్ధో పొందితే ఏ పురస్కారమైనా వచ్చేస్తుంది. పురస్కారాల్ని ఇప్పించేందుకు దళారులు ఉన్నారు. పురస్కారాలు తెలుగు కవిత్వాన్ని తీవ్రంగా గాయపరిచాయి. వాట్సాప్ సమూహాలు కూడా తెగబడి పెద్ద పెద్ద బిరుదులు ఇచ్చేస్తూంటాయి.

కొన్ని వేల రూపాయలతో తెలుగు కవులు రత్నలు, శ్రేష్ఠలు, విభూషణులు, శిరోమణులు, రాజులు, చక్రవర్తులు అయిపోతారు. డబ్బుతో తెలుగు కవులకు ఎలాంటి బిరుదులైనా వచ్చేస్తాయి. తెలుగు కవులకు ఉన్న బిరుదుల దురదకు వైద్యం లేదుబీ రాదు. అడిగిన డబ్బు ఎవరు ఇస్తే వాళ్ల ముఖపత్ర కథనాలు, ఇంటర్వ్యూలు వేస్తూ పొట్టపోసుకుంటున్న హీనస్థాయి సంపాదకులు కవిత్వం కోసం పత్రికలు నడుపుతున్నారు.

కవిత్వం వికారమైందని, విదూషకత్వమని, కవులు, విమర్శకులు వికృత స్వభావులని, అసభ్యకరమైవాళ్లని, ప్రజలు అర్థం చేసుకున్నారు. కవులు, విమర్శకులవల్ల కవిత్వం అంటే ప్రజలకు జుగుప్స కలిగింది. గత యాభైయేళ్ల కాలంలో మరే కళా రూపమూ దెబ్బ తిననంతగా తెలుగు కవిత్వం దెబ్బ తింది. మరోవైపు గానకళ ప్రజలకు ఎంతగానో చేరువైంది. మరికొన్ని కళా రూపాలూ ప్రజలకు బాగా దగ్గరయ్యాయి. ఒక మిమిక్రీ కళకారుడికి ఉన్న మన్నన ఇవాళ తెలుగులో కవికి లేదు. ప్రజలు తమ మానసిక సంక్షేమం కోసం, ఆనందం కోసం ఇతర కళలవైపుకు వెళ్లిపోయారు. ప్రజలు కవిత్వం నుంచి తమను తాము రక్షించుకుంటున్నారు.

కల్మషానికి కవిత్వానికి, రసానికి నసకు, కక్కడానికి కనడానికి, చెయ్యడానికి చీల్చడానికి తేడా ఉంటుందనేది తెలుగు కవికి, విమర్శకుడికి కొన్ని దశాబ్దుల క్రితమే తెలియకుండాపోయింది. కాల్చేసేది, కూల్చేసేది కవిత కాదు అన్న తెలివిడి కవికి లేకుండాపోయింది. కడుపులో అరగందేదో కవిత అంటూ కవి చేస్తున్న వాంతిలో బయటకు వస్తోంది, అందువల్ల ప్రజలకు వెలపరం కలుగుతోంది. భ్రష్టత్వం కాదు ఔన్నత్యం కావాలి అని, వక్రత్వం కాదు శ్రేష్ఠత్వం కావాలి అని తెలుగు కవి తెలుసుకోవడం లేదు. కవికి ఎగ్గు లేకపోవడంవల్ల కవిత్వానికి నిగ్గు లేకుండా పోయిందిబీ కవి చాతకానితనంవల్ల కవిత్వం చవి చచ్చిపోయింది. కవిత్వం నుంచి ప్రజ పారిపోయిందిబీ ప్రజ నుంచి కవిత్వం జారిపోయింది.

ఇవాళ తెలుగు కవిత్వం ఉన్న పరిస్థితిలో అహంకారం, చెడ్డతనం, భ్రష్టత్వం, ఆత్మవంచన, తాగుబోతుల పేలాపన, చవకబారుతనం వీటిని దాటుకుని "తెలుగుకు కవిత్వం అవసరమేనా?" అన్న అత్యవసరమైన ప్రశ్న రావాల్సి ఉంది.

తెలుగుకు కవిత్వం అవసరమేనా? అన్న ప్రశ్న, ఆ ప్రశ్నకు జవాబుదారీతనంతో జవాబూ అనివార్యంగా కావాల్సి ఉంది. తెలుగులో చదువు, తెలివిడి, లోకజ్ఞానం, ప్రతిభ, విజ్ఞత, నీతి, నిజాయితి, వ్యక్తిత్వం లేని కవులు, విమర్శకులు లేకుండాపోతే తెలుగు ఒక భాషగా ఐనా నిలబడి ఉంటుందేమే? తెలుగుకు పరువు, మర్యాదలైనా దక్కుతాయేమో? భాష పరంగా అనైతిక, అసాంఘిక కార్యకలాపాలు ఆగిపోతాయేమో? మతం పరంగా, కులం పరంగా అదనపు కీడు జరగకుండా ఉంటుందేమో? తెలుగులో కవిత్వం పేరుతో ఉన్న కల్మషం, దోషం, నీచత్వం, వైపరీత్యం, విచ్యుతి లేకుండాపోతే సమాజానికి కొంత మేరకు మేలు జరుగుతుందేమో??

**రోచిష్మాన్**

**9444012279**

# ఏడాది శిక్షణలో ఎంతో నేర్చుకున్నా- మంచి సేవలు అందించే ప్రయత్నం చేస్తా



**విజయనగరం:** జిల్లాలో గత ఏడాది కాలంలో వివిధ హెూదాల్లో పొందిన శిక్షణ ద్వారా ఎన్నో పరిపాలనపరమైన అంశాలను నేర్చుకున్నానని, యీ అనుభవంతో రానున్న రోజుల్లో ప్రజలకు మంచి సేవలు అందించే ప్రయత్నం చేస్తానని జిల్లాలో శిక్షణ పూర్తిచేసుకున్న ట్రైనీ సహాయ కలెక్టర్ బి.సహాదిత్ వెంకట త్రివినాగ్ అన్నారు. జిల్లాలో పనిచేసిన కాలంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణతో పాటు రైలు ప్రమాద దుర్ఘటన, ఇతర విపత్తుల సమయంలో ఏవిధంగా వ్యవహరించాలనే అంశాలను నేర్చుకున్నట్టు చెప్పారు. జిల్లాలో గత ఏడాది మే 25వ తేదీన శిక్షణకోసం చేరానని, నిన్నటితో శిక్షణ పూర్తయిందన్నారు. జిల్లాలో చీపురుపల్లిలో ఆర్.డి.ఓ.గా, మెంటాడలో తహశీల్దార్‌గా శిక్షణ పొందానని పేర్కొన్నారు. వివిధ హెూదాల్లో, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఏయే విధులు నిర్వహిస్తారనే అంశాలపై అవగాహన కలిగిందన్నారు. అదేవిధంగా ప్రోటోకాల్ నిర్వహణ అంశాలపై కూడా అవగాహన ఏర్పరచుకున్నట్టు చెప్పారు.

ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్లను చైతన్యపరిచేందుకు చేపట్టిన స్వీప్ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యానని, యీ కార్యక్రమాల ద్వారా జిల్లాలో ప్రస్తుత ఎన్నికల్లో రెండు శాతం మేరకు ఓటింగ్ పెంచగలిగామన్నారు. ఎన్నికల సందర్భంగా తనను జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ మెంబర్‌గా నియమించారని ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీని నియంత్రించేందుకు పలు చోట్ల దాడులు నిర్వహించి, మద్యం నిల్వలను స్వాధీనం చేసుకునే దిశగా తమ బృందం పనిచేసిందన్నారు. నెల్లిమర్లలో వున్న మద్యం డిపో నుంచి మద్యం నిల్వలపై పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు.

జిల్లాలో శిక్షణ పొందిన కాలంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ లు మయూర్ అశోక్, కార్తీక్‌లు తనకు ఎంతగానో సహకరించి ప్రోత్సహించారని చెప్పారు.

విజయనగరం జిల్లాకు రానున్న ఎంతో భవిష్యత్తు వుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు మొదలయ్యాక యీ ప్రాంతంలో ఆర్థిక పరంగా వృద్ధి చెందుతుందన్నారు. మెటలర్జీలో బి.టెక్ పూర్తిచేసిన తనకు తన తండ్రి బి.జయకుమార్ సివిల్ సర్వీసెస్‌లో చేరేందుకు ఎంతగానో స్ఫూర్తినిచ్చారని చెప్పారు.

ట్రైనీ సహాయ కలెక్టర్ వచ్చే రెండునెలల కాలంలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖలో శిక్షణ చేపట్టేందుకు న్యూఢిల్లీ వెళ్లనున్నారు.

# జీవ వైవిధ్య ప్రణాళికలో భాగం అవ్వండి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవంను జయప్రదం చేయండి, జీవవైవిధ్య పరిరక్షణ మన బాధ్యతగా స్వీకరించాలి అని సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శశిప్రభ కోరారు. సీతమ్మధార లోని డాక్టర్ శశిప్రభ ఇంటి మేడ మీద మిద్దె తోటలో గురువారం అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం ( మే 22 న) సందర్భంగా ప్రచార కార్యక్రమాన్ని సిఫా ట్రస్ట్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ లు ప్రారంభించాయి. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం 2024 ప్రణాళిక లో మనమంతా భాగస్వామ్యులు అవుదాం అన్నారు. ఎకో వైజాగ్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని, మిద్దె తోటలు పెంచి ఆరోగ్యంగా జీవించండి అని కోరారు. కానీ జీవవైవిధ్యం కోల్పోవడం మన ఆరోగ్యంతో సహా అన్నింటికీ నష్టం వాటిల్లుతుందని వివరించారు.

గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణ ప్రణాళిక లో మనమూ భాగస్వామ్యులుగా చేర్చి అందరి సహకారంతో జీవవైవిధ్యాన్ని పరిరక్షించుకుందాం అన్నారు. జీవ వైవిధ్యం అనేది భవిష్యత్ తరాలకు విపరీతమైన, విలువైన ప్రపంచ ఆస్తి అని పెరుగుతున్న మానవ కార్యకలాపాల వల్ల జాతుల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది కాబట్టి జాతులు కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళిదె అని అన్నారు.

ఏక్షన్ ఎయిడ్ ఫెలోషిప్ ప్రతినిధి కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రభుత్వాలు, స్థానిక ప్రజలు, స్థానిక కమ్యూనిటీలు, ప్రభుత్వేతర సంస్థలు, చట్టసభ సభ్యులు, వ్యాపారాలు, వ్యక్తులతో కలిసి జీవవైవిధ్య ప్రణాళిక అమలుకు కృషి చెయ్యాలని అన్నారు. జీవవైవిధ్య పరిరక్షణ ప్రణాళిక లో ప్రతి ఒక్కరూ భాగం కావాలి అన్నారు. జీవ వైవిధ్యం తరచుగా అనేక రకాల మొక్కలు, జంతువులు మరియు సూక్ష్మజీవుల పరంగా అర్థం చేసుకోబడుతుంది, అయితే ఇది ప్రతి జాతిలో జన్యుపరమైన తేడాలను కలిగి ఉంటుందన్నారు.

గ్రీన్ అంబాసిడర్స్ ప్రతినిధి రామలక్ష్మి మాట్లాడుతూ జీవ వైవిధ్య వనరులు మన నాగరికతలను నిర్మించే మూల స్తంభాలు అన్నారు. చేపలు దాదాపు 3 బిలియన్ల ప్రజలకు 20 శాతం జంతు ప్రొటీన్లను అందిస్తాయన్నారు. మానవుల ఆహారంలో 80 శాతానికి పైగా మొక్కల ద్వారానే లభిస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 80 శాతం మంది ప్రజలు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కోసం సాంప్రదాయ మొక్కల ఆధారిత మందులపై ఆధారపడుతున్నారని వివరించారు.

ఈ కార్యక్రమంలో పద్మావతీ విశ్వవిద్యాలయం నుండి వచ్చిన ఇంటెర్న్ షిప్ విద్యార్థులు మాట్లాడారు.

# ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** డెంగ్యూ వ్యాధి నివారణ లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయపార్వతి, డిఎంఓ డాక్టర్ టి. జగన్ మోహనరావు పిలుపు నిచ్చారు.ఈ మేరకు వైద్య సిబ్బంది తో కలసి వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఏడీస్ దోమల ద్వారా డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతుందని హఠాత్తుగా వచ్చే తీవ్రమైన జ్వరంతో మొదలవుతుందని,ఎముకలు కండరాల్లో భరించలేని నొప్పి,శరీరంపై రాష్,వాంతి వికారం,రక్తస్రావం మొదలగు లక్షణాలుంటాయన్నారు. త్వరగా గుర్తించడం ద్వారా డెంగ్యూ వ్యాధి తీవ్రత కాకుండా జాగ్రత్త పడవచ్చని, నివారణ సులభ మార్గమని ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. సమర్థవంతంగా ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాలు చేపట్టడం,దోమల లార్వా వృద్ధి చెందే స్థావరాలను గుర్తించి తొలగించడం,నీటి తొట్టెలపై మూతలు ఉంచడం,దోమతెరలు వినియోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు.ఆరోగ్య కేంద్రాల్లో,క్షేత్ర స్థాయిలో డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. సమాజ భాగస్వామ్యం తో డెంగ్యూ వ్యాధి నివారణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ నగేష్ రెడ్డి,డెమో యోగీశ్వరరెడ్డి, ఈఓ నాగేంద్ర,హెల్త్ సూపర్వైజర్స్, కార్యాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలు దుర్మార్గులపై ఉక్కు పాదం మోపేలా ఉండాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** చట్టాలు ప్రజలకు మేలు చేసేలా దుర్మార్గులపై ఉక్కు పాదం మోపేలా ఉండాలని జై భారత్ నేషనల్ పార్టీ జె.డి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అనకాపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలైతే సామాన్యులపై దుష్ప్రభావం చూపుతాదన్నారు. జ్యుడీషియరీ లేకుండా అధికారం అంతా ఎగ్జిక్యూటివ్ చేతుల్లో పెడితే రాజకీయ నాయకులు ఆడింది ఆట పాడిందే పాటగా ఉంటుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టంలో మార్పులు చేయాల్సి ఉందన్నారు. దీనికి మేధావులైన న్యాయవాదులు పూనుకోవాలని సూచించారు. చట్టాన్ని వ్యతిరేకిస్తూ అనకాపల్లి బార్ ఆధ్వర్యంలో 100 రోజులు నిరసన చేపట్టడాన్ని అభినందించారు. అనంతరం ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అధ్యక్షులు ఎం జె వి ఎస్ కుమార్, సెక్రెటరీ దుర్గారావు, ఉపాధ్యక్షులు రోజా, కోశాధికారి సందీప్, స్పోర్ట్స్ సెక్రటరీ మోహన్, లైబ్రేరియన్ జగపతి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్లేష్, రామచంద్రరావు, నరసింహం, తేజ , లీలా లను కండువాతో అభినందించారు. సీనియర్ న్యాయవాదులు రామచంద్రరావు, రమణయ్య, శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు జె డి ను సత్కరించారు.

# సమాజాన్ని తట్టి నిద్రలేపిన ప్రేమా నువ్వెక్కడ టెలి ఎపిసోడ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమాజంలో అత్యధిక కుటుంబాలలో బయట పడకుండా నలుగుతున్న వ్యథల మానసిక క్షోభలను 25 నిమషాల్లో దర్శకుడు బి.ఎస్. చంద్ర శేఖర్ ఆవిష్కరించారని స్టార్ మేకర్ సత్యానంద్, స్టార్ ప్రొడ్యూసర్ కంచర్ల అచ్యుత రావు అన్నారు. గౌ శే బా నిర్మాతగా డి. ఎన్.రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ పై కథ స్క్రీన్ ప్లే మాటలు దర్శకత్వం వహించిన చంద్ర శేఖర్ 104వ ప్రాజెక్టు గా ప్రేమా నువ్వెక్కడ స్క్రీనింగ్ విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో జరిగింది.

నిర్మాత గౌ శే బా నిర్దేశకత్వంలో బాదంగీర్ సాయి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ మంచి కథాంశంతో మంచి సంభాషణలతో కరుణ - దయార్ద్ర తలమేళవింపుతో ప్రేక్షకుల్ని కదిలించి ఆలోచింప చేసిందని అన్నారు. ఇలాంటి కథాంశాలు మరిన్ని రావాలని, చంద్ర శేఖర్ దర్శకత్వ ప్రతిభ మళ్ళీ మరో సారి ఆవిష్కృతం అయ్యిందన్నారు. కళాకారులూ గొప్ప నట కౌశలంను ప్రదర్శించి మెప్పించారని ప్రశంసించారు.104 సీరియల్స్, ఎపిసోడ్లు, డాక్యుమెంటరీలు దర్శకత్వం వహించిన చంద్ర శేఖర్ దర్శకత్వం లో మరిన్ని ప్రాజెక్టులు రావడానికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని అన్నారు. మంచి సీనియర్ జర్నలిస్టుగా అందరికీ తెలిసిన చంద్ర శేఖర్ లోని దర్శకుడు మంచి సినిమాలు తీయాలని ఆకాక్షించారు.

జీవీఎంసీ పూర్వ డిప్యూటీ మేయర్ దాడి సత్య నారాయణ మాట్లాడుతూ మంచి కథాశంను తీసుకుని ఆకట్టుకునేలా మలిచిన చంద్ర శేఖర్ దర్శకత్వ ప్రతిభ మరో సారి అందరి ముందుకి వచ్చిందని అన్నారు. ఇలాంటి మరిన్ని ప్రాజెక్టులతో విశాఖ కళాకారులతో చంద్ర శేఖర్ ఎక్కువ ప్రాజెక్టులు చేసి విశాఖకు పేరు ప్రఖ్యాతి తేవాలని ఆశించారు. క్రియేటివ్ కామెడీ క్లబ్ వ్యవస్థాపకులు, ప్రముఖ రచయిత, కవి, సామాజిక వేత్త మేడా మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ ఈనాడులో జర్నలిస్ట్ గా చంద్ర శేఖర్ ఉన్నప్పటి నుండి తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నిన్నటి జర్నలిస్ట్ నేడు గొప్ప ఇతివృత్తం తో కూడిన సామాజిక అంశంతో టెలి ఎపిసోడ్ తీయడం అభినందనీయం అన్నారు. దర్శకులు యాద కుమార్ మాట్లాడుతూ ప్రేమా నువ్వెక్కడ అద్భుతంగా ఉందని, దర్శకునిగా చంద్ర శేఖర్ మరోసారి తనను తాను ప్రూవ్ చేసుకున్నారని అన్నారు. కళాకారులు కూడా బాగా నటించి మెప్పించారని అన్నారు. జబర్దస్త్ అప్పారావు మాట్లాడుతూ మంచి ఇతివృత్తం తో తీసిన ప్రేమా నువ్వెక్కడ టెలి ఎపిసోడ్ మిస్సయిపోతున్న మానవ సంబంధాలను ఆవిష్కరించిందని అన్నారు. ఇంత మంచి ప్రాజెక్టు చేసిన దర్శకుడు బి.ఎస్. చంద్ర శేఖర్ స్వయంగా తనకు సొంత మేనల్లుడు అన్నారు. సినిమా తీయాలనే తన చిరకాల వాంఛ కూడా త్వరలో నిజం అవ్వాలని ఆశించారు. నిర్మాత గౌ శే బా జన్మదిన సందర్భంగా అతిథులు వేదికపై శుభాకాంక్షలు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ డి.ఎన్.రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ డి. నాగరాజు, సహాయ దర్శకురాలు హేమ తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో ఎన్ఎన్ఆర్ - నాగనబోయిన నాగేశ్వర రావు మాస్టర్ ఆఫ్ శర్మనీగా వ్యవహరించి సభను రసవత్తరంగా నడిపించారు. హౌస్ ఫుల్ బోర్డు పెట్టిన తొలి ప్రీమియర్ షో గా కిక్కిరిసిన ప్రేక్షకుల నడుమ దర్శకుడు బి.ఎస్. చంద్ర శేఖర్ తన భావాలను పంచుకున్నారు.

శ్రీ ఆశపు వీరేశ్వర రావు - పుణ్యవతి దంపతుల ఆశీస్సులతో.... జి.ఎస్.ఎన్. రెడ్డి సమర్పణలో డి.ఎన్.రాజు ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ ప్రేమా... నువ్వెక్కడ?! టెలి ఎపిసోడ్ కు ఎడిటింగ్ - డిఓపి - సంగీతం అందించిన శ్రీ గీతా ప్రసాద్ ను, నటించిన నటి నటులు చలసాని కృష్ణ ప్రసాద్, కోరుకొండ రంగారావు, ఎం. సునీత, కుమారి కె. జోషిత, మాస్టర్ విన్నకోట హర్ష, బండారు రాము, రాజీవ్ లను, మేకప్ అందించిన ధరణిధర్ ను, ప్రొడక్షన్ మేనేజర్ బండారు రామును, ఆపరేటివ్ కెమెరా మెన్ మహ్మద్ షరీఫ్ ను, సహాయ దర్శకురాలు. డి . హేమను, కథ - మాటలు - స్క్రీన్ ప్లే - దర్శకత్వం అక్షర సారథి బి. ఎస్ చంద్ర శేఖర్ లను వేదికపై అతిథులు ఉచిత రీతిన సత్కరించారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 94937 77390, 7382585777. Arilova : 90149 11305 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676